ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 31, జులై 2024 16 పేజీలు



2లో..

## లక్షన్నర రుణమాఫీ నిధులు..

# విడుదల

రెండవ విడతలో 33,942 మంది రైతులు రూ.262కోట్ల 50లక్షల 56వేల 893

తప్పుడు ప్రచారాలు చేయడం విడ్డూరం -భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం 9లో

## ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత లోపం

బదిలీ అయినా కూడా సీటు వదలని వైనం

దశాబ్దాలుగా ఖమ్మంలో తిష్టవేసిన అక్రమార్కులు

ఓడి పేరుతో మతలబులు

బేరసారాలకు దిగుతున్న ఉద్యోగ సంఘం నేతలు

8లో...

## 10 కిలోల మందు పాతర నిర్వీర్యం

-పోలీసులకు తప్పిన పెను ముప్పు



2వ పేజీలో...



## రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి : కలెక్టర్ జితేశ్

2వ పేజీలో...

## ఎక్కడ పడితే అక్కడ చేతు లేస్తాడు..

విద్యార్థినులపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు

16వ పేజీలో...





















# లక్షన్నర రుణమాఫీ నిధులు విడుదల



**ఖమ్మం బ్యూరో, జులై 30, ప్రభాతవార్త : లక్షన్నర వరకు రుణాలు ఉన్న రైతులకు రెండవ విడత కింద ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిధులు చేరి, రుణమాఫీ ఫలాలు జిల్లాలోని రైతులకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీ నుంచి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి రైతు రుణమాఫీ రెండవ విడత నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు.**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కలెక్టర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రైతు రుణమాఫీ రెండవ విడత నిధుల విడుదల కింద లక్షన్నర వరకు రుణాలు ఉన్న 6లక్షల 40వేల మంది రైతులకు సంబంధించి 6వేల 190 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి తన సందేశాన్ని అందజేశారు. రెండవ విడత రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడుతలలో కలిసి మన జిల్లాలో మొత్తం 91వేల 973 మంది రైతులకు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మొదటి విడత కింద లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిన 57వేల 857 మంది రైతులతో దాదాపు 51వేలకు పైగా రైతులకు రూ.258 కోట్ల 25లక్షల 75వేల 451ల మొత్తం రైతుల ఖాతాలో జమ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందించామని కలెక్టర్ అన్నారు. రెండో విడత లక్షన్నర రుణమాఫీ కింద మన జిల్లాలో ఉన్న 34వేల 116 మంది రైతులకు రుణమాఫీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని వీటిని సైతం వచ్చేవారం రోజులలో రైతులకు పూర్తి స్థాయిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని రైతుల రుణాలు రెన్యువల్ చేసి రుణమాఫీ ఫలాలు రైతులకు అందేలా బ్యాంకర్లు వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేసుకొని పరిష్కరించడం జరుగుతుందని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్ సైతం ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. రేషన్‌కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరికాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్‌కార్డును వినియోగిస్తున్నామని భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని అన్నారు. 12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యూవల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరుపై రుణాల నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ అన్నారు. రుణమాఫీ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ జిల్లా వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. అనంతరం వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశమై వ్యవసాయ విస్తరణ అధికారులు, కొత్త ప్రయత్నాలు చేయాలన్నారు. రైతు వేదికలలో టాయిలెట్లు, ఫర్నిచర్, లైట్లు, ఫ్యాన్లు తదితర అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తామన్నారు. కలెక్టరేట్ ప్రవేశం వద్ద రైతు కుటుంబం, వ్యవసాయ భావనతో పెయింటింగ్‌లు వేయించినట్లు రైతులు వ్యవసాయానికి ఇచ్చే ప్రాదాన్యతను దృష్టిలో పెట్టుకొని ఇట్టి పెయింటింగ్‌లు వేయించినట్లు కలెక్టర్ అన్నారు. వ్యవసాయ సంబంధ, రైతు అభివృద్ధి, సంక్షేమానికి వ్యవసాయ అధికారలు చేపట్టే చర్యలకు అన్ని విధాలా తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్‌రావు, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులు ు పాల్గొన్నారు.

# 10 కిలోల మందు పాతర నిర్వీర్యం

## -పోలీసులకు తప్పిన పెను ముప్పు

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్‌లో మరోసారి నక్సలైట్ల పన్నాగాలను సైనికులు భగ్నం చేశారు. 10 కిలోల ఐఈడీని నిర్వీర్యం కమాండ్ స్విచ్ సిస్టమ్ ద్వారా నక్సలైట్లు ఐఈడీని అమర్చారు. సైనికులు తమ విజ్ఞతతో నిర్వీర్యం చేశారు. అందిన సమాచారం ప్రకారం భద్రతా బలగాలకు నష్టం కలిగించేందుకు నక్సలైట్లు కుత్రుబేద్రే రహదారిలోని అంబేలి డ్రెయిన్ సమీపంలో ఐఈడీని అమర్చగా .. మందుపాతర నిర్మూలన సమయంలో, కుట్రు పోలీసు స్టేషన్, డీఆర్‌జీ, బీజాపూర్ బృందం ఐఈడీని స్వాధీనం చేసుకున్నారు. దీని తర్వాత బీడీఎస్ బీజాపూర్ బృందం దానికి డియాక్టివేట్ చేసింది.

**-రాష్ట్ర వ్యాప్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా ప్రచారం ముమ్మరం**



రాష్ట్ర వ్యాప్తంగా నక్సలిజానికి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. రాజ్‌నంద్‌గావ్, కవార్ధా, ఖైరాఘర్, మోహ్లా - మన్‌పూర్ జిల్లాలోని దాదాపు డజను బలగాల శిభిరాలు ఇప్పుడు తరలించబడ్డాయి. అంతర్గత ప్రాంతాల్లో తెరవబడ్డాయి. ఒకప్పుడు నక్సలైట్ల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో ఈ శిభిరాలు తెరిచారు. విశేషమేమిటంటే, తన ప్రణాళిక ప్రకారం రాష్ట్ర సరిహద్దులను పూర్తిగా భద్రపరచడానికి పోలీసు శాఖ ఇప్పుడు ప్రచారాన్ని ప్రారంభించింది. దీంతో నక్సలైట్లలో కూడా భయాందోళనలు నెలకొన్నాయి.

**-అంతర్గత ప్రాంతాల్లో శిభిరాలు**

గత కొన్ని నెలలుగా బస్తర్‌తో సహా మొహ్లా - మన్‌పూర్, ఇతర నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఆందోళన తీవ్రరూపం దాల్చడం గమనార్హం. పోలీసులు, బలగాలు నిరంతరంగా నక్సలైట్లను ఎన్‌కౌంటర్లలో హతమార్చుతున్నాయి. ఈ చర్య కింద, ఇప్పటివరకు బలగాలకు ప్రవేశం లేని ప్రాంతాలకు ఇప్పుడు శిభిరాలు మార్చబడుతున్నాయి. విశేషమేమిటంటే ఈ ప్రాంతాల్లో శిభిరాలు ప్రారంబించడం ద్వారా నక్సలైట్లపై ప్రచారాన్ని ముమ్మరం చేయడమే కాకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించే పని కూడా చేస్తున్నారు. దీని ప్రభావం మైదానంపై కూడా కనిపిస్తోంది. అదే సమయంలో, నక్సల్‌ఫంట్‌పై ప్రభుత్వం మారిన వ్యూహం కారణంగా, నక్సలైట్లపై కార్యకలాపాలు కూడా ముమ్మరమయ్యాయి.

# రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నాం

## తెలంగాణ రాష్ట్ర రేవంతన్న సర్కార్‌కు కృతజ్ఞతలు

## - యరసాని శివశంకర్ రెడ్డి (శివన్న)

**ఖమ్మం రూరల్, జులై 30, ప్రభాతవార్త:**



అనుకున్న సమయం కంటే ముందుగానే రైతులకు రుణమాఫీ చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం చూస్తున్నామని ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యరసాని శంకర్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం రెండవ విడత రైతులకు రూ.1.50లలోపు రుణమాఫీ చేయగా, నేరుగా రైతుల ఖాతాలోకి నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమం ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మరోసారి నిరూపించడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ అమలు చేసి రైతుల పక్ష ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సాటి చెపాపరని అన్నారు. రుణమాఫీ చేసిన రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు రుణమాఫీ ఓ చరిత్ర అని, ఆ పథకం అమలు చేసే దైర్యం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఒక వైపు ప్రకృతి వర్షాల రూపంలో రైతులకు ఆనందాన్ని ఇస్తుంటే మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీతో రైతులు మరింత సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వం పదికాలాలు పాటు చల్లగా ఉండాలని రైతులు కోరుకుంటున్నారని తెలిపారు.

# సిఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యవసాయాధికారులు

**డిండి, జూలై 30,ప్రభాతవార్త**

రెండవ విడత రుణమాఫీ కార్యక్రమానికి సంబంధించి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రారంభించనున్న రుణమాఫీ జాబితా ప్రకటన సంబంధించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిండి మండలానికి సంబంధించిన వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి డిండి మండలానికి సంబంధించిన రైతులు, మరియు ఏ ఈఓ లు త్రివేణి, పరమేశ్వరి పాల్గొనడం జరిగింది.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**కట్టంగూర్, జూలై 30,ప్రభాతవార్త**



గ్రామపంచాయతీ ఆశా వర్కర్లను సిఐటియు నాయకులను అక్రమంగా అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ఒక ప్రకటనలో ఖండించారు. మంగళవారం తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ కార్మికులు చలో అసెంబ్లీ హైదరాబాద్ వెళ్తున్న సిఐటియు నాయకుల ఇళ్లపై జొరబడి అర్ధరాత్రి అక్రమంగా నిర్బంధించడం సిగ్గుచేటన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపుతామని అనుకున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశా కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా 18000 ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలని, ఎగ్జామ్ పెట్టే విధానాన్ని రద్దు చేయాలని జరిపిన చలో హైదరాబాద్ అనేక నిర్బంధాల మధ్యన కోటి ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతమైందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు అరెస్టు అయినవారిలో పెంజర్ల సైదులు, కాసర్ల స్వప్నారెడ్డి, చిత్తలూరి జానకిరాములు తదితరులు ఉన్నారు.

# పోక్సో కేసులో 20ఏళ్ల జైలు, 50వేలు జరిమానా

**రఘునాథపాలెం, జులై 30, (ప్రభాతవార్త):** బాలికపై లైంగిక దాడి కేసులో గంగిశెట్టి రాకేష్‌కు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.50వేలు జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జి కె.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం రఘునాథపాలెం మండలానికి చెందిన 10ఏళ్ల బాలిక 2022 నవంబర్ 26న స్కూల్ నుంచి ఇంటికి వచ్చి ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారిపై రఘునాథపాలెం మండలం, బూడిదంపాడు గ్రామానికి చెందిన గంగిశెట్టి రాకేష్ బాధిత బాలికపై లైంగికదాడి పాల్పడటంతో ఆమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి కూలీ పనుల వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2022 నవంబర్ 27న స్థానిక రఘునాథపాలెంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాదారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ జి.హరిందర్‌రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఏసిపి ఆంజనేయులు, భస్వారెడ్డి, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమా రాణి, కోర్టు కానిస్టేబుల్ జి.రవికిషోర్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ బి.రాంమూర్తి, ఎస్ఐ కె.శ్రీనివాసరావు, హెచ్‌సి కె.మోహన్‌రావు, హెచ్‌సి హోంగార్డు అయ్యూబ్‌ను పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను అభినందించారు.

# సీతారామ కల్వర్టులో పడి రెండవ తరగతి విద్యార్థి మృతి

## ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమంటున్న తల్లిదండ్రులు

**దమ్మపేట రూరల్, (ప్రభాతవార్త :** పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా అభం శుభం తెలియని ఆరేళ్ళ గిరిజన విద్యార్థి కల్వర్టులో పడి మృతిచెందాడు. మండల పరిధిలోని ఆర్లపెంట గ్రామంలో మంగళవారం జరిగిన దుర్ఘటనతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగింది. తోలెం వరుణ్ (7).రెండవ తరగతి చదువుచున్న విద్యార్థి కల్వర్టులో పడి మృతిచెందాడు. తల్లిదండ్రులు మల్లేష్, కుమారి దంపతులకు ఉన్న ఇద్దరు కుమారులను ప్రొద్దున్నే పాఠశాలకు పంపించి పొలం పనులకు వెళ్ళారు. ఇంతలోనే పాఠశాల నుండి చెడు వార్త వినాల్సి వచ్చిందని తల్లిదండ్రులు రోధిస్తున్న తీరు గ్రామస్థులను కంటతడి పెట్టించింది. అప్పటి వరకు ఆడుకుంటూ పాఠశాలలో ఉంటాడులే అనుకున్న తన కుమారుడికి ఏమి జరిగిందో తెలియని పరిస్థితి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తోలెం వరుణ్ అనే విద్యార్థి మండల పరిధిలోని ఆర్లపెంట ప్రాథమిక పాఠశాలలో రెండవ తరగతి చదువుచున్నాడు.మృతుని అన్నయ్య ఇదే పాఠశాలలో మూడవతరగతి చదువుచున్నాడు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలలో ఉన్న పంపులవద్ద అన్నం తినే ప్లేట్లు నీటితో శుభ్రం చేసుకునే సమయంలో పూర్తిగా దుస్తులు



తడుపుకున్నారు. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి తడిసిన దుస్తులతో భోజనం చేయడానికి వెళ్ళారు. పూర్తిగా తడిసిన దుస్తులతో పాఠశాలలోకి రావడంతో ఉపాధ్యాయులారు విద్యార్థులను మందలించి ఇంటికి వెళ్ళి పొడి దుస్తులు వేసుకొని రమ్మన్నట్లు గ్రామస్థుల సమాచారం. దీంతో విద్యార్థులకు అర్ధం కాక కల్వర్టు వద్దకు ఆడుకోవడానికి వెళ్ళి ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో , ప్రక్కనే ఉన్న మరో విద్యార్థి కేకలు వేస్తుండటాన్ని అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించారు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆప్రాంతమంతా పూర్తిగా జలమయంగా ఉండటంతో సీతారామ ప్రాజెక్టు కల్వర్టుకు తీసిన గోతులు కనిపించక పోవడం విచారకరం. వెంటనేఉపాధ్యాయులకు సమాచారం అందించి మరికొంతమంది గ్రామస్థుల సహకారంతో నీటిలో పడిఉన్న బాలుడిని పైకి తీశారని గ్రామస్తులు తెలిపారు. అప్పటికే పూర్తిగా నీరు మ్రింగడంతో ప్రాణాంతకంగా పరిస్థితి విషమించింది. వెంటనే గ్రామస్థుల సహకారంతో దగ్గరలోని



పట్వారిగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇది పూర్తిగా ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణంగా తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

రోడ్డుపై బైఠాయింపు :....

ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా గిరిజన విద్యార్థి సీతారామ కల్వర్టులో పడి మృతి చెందాడని ఆరోపిస్తూ, గిరిజన భాధితులకు పూర్తి గా న్యాయం చేయాలంటూ గ్రామస్తులు, గిరిజన సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించారు. ప్రాథమిక దశలో పాఠశాల ఉపాధ్యాయులను గదిలోనే ఉంచి కొద్దిసేపు బంధించారు. రోడ్డుపై మృతదేహంతో తల్లిదండ్రులతో బైఠాయించడంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ ఎస్సై .సాయికిషోర్‌రెడ్డి సంఘటనా ప్రాంతానికి వెళ్ళి విచారణ చేపట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అశ్వారావుపేటకు తరలించారు.

# మాకు పాఠాలు బోధించడానికి టీచర్‌ను పంపించండీ..!!

*- ఉపాధ్యాయులు లేకపోవడంతో ఆందోళన చెందుతున్న చిన్నారులు- టీచర్ల కోసం ధర్నాకు దిగిన తల్లిదండ్రులు, విద్యార్థులు*

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, - (ప్రభాతవార్త):** సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య దొరుకుతుందని... ఇంగ్లీష్‌మీడియం బోధన జరుగుతోందని, ఇక తమ పిల్లలకు ఎలాంటి ఢోకా ఉండాలని నమ్మి పాఠశాలకు పంపించిన తల్లిదండ్రులకు టీచర్లు లేరనే విషయం తెలిసి ఒక్కసారిగా షాక్ అయ్యారు... ప్రైవేట్ బడుల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేక ప్రభుత్వ బడుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు వద్ద మంచి బోధన దొరుకుతుందని ఎంతో ఆశతో పంపిస్తే వారికితరగతులు చెప్పడానికి టీచర్లు లేకపోవడం ఏంటని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ పిల్లలకు పాఠాలు చెప్పేలు ఉపాధ్యాయులు



సరిపోవడం లేదని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన చేపట్టిన సంఘటన మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెం, హనుమాన్‌బస్తీ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. మొత్తం 189 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. వీరికి సరిపోయేంత మంది టీచర్లు లేరు. 189 మంది కేవలం ముగ్గురు టీచర్లే ఉండటం, అందులో ఒక టీచర్ లీవ్‌పై వెళ్లడంతో గత 15 రోజులుగా ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాల నిర్వహిస్తున్నారు. నలుగురు ఉపాధ్యాయులను డిప్యుటేషన్‌పై పంపించడంతో కొరత ఏర్పడిందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని కోరుతున్నారు.

# మొరంపల్లి బంజర పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ బదిలీ

**బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):** బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.రవీందర్ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని మొరంపల్లి బంజర గ్రామస్తులు వాపోతున్నారు. గత 12 సంవత్సరాలుగా పశు వైద్య రంగంలో ఎనలేని సేవ చేసి అందరి ఆదరభిమానాలు పొందిన ఏకైక డాక్టర్ రవీందర్ ఏజెన్సీ ప్రాంతాలైన చర్ల, దుమ్ముగూడెం, పాల్వంచ, భద్రాచలం, బూర్గంపహాడ్ పశువైద్యాధికారిగా ఐదు మండలాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకొని బదిలీపై మహబూబాబాద్ వెళుతున్న తరుణంలో తన తోటి సిబ్బంది మంగళవారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ 12 సంవత్సరాలు తాను చేసిన సేవలను కొనియాడారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ నాయకురాలు బాబులక్ష్మీ మృతి

**నేలకొండపల్లి, జూలై 30 (ప్రభాతవార్త):** నేలకొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ వార్డ్ మెంబర్ కొమ్మనబోయిన బాబులక్ష్మీ (72) అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలు బాబులక్ష్మీకి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మంగళవారం నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, స్థానిక గ్రామ మాజీ సర్పంచ్‌లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, రాయపూడి నారాయణరావు, కందిమళ్ళ హరిబాబు, మైసా శంకర్, జెర్రిపోతుల అంజనీ, కైలాసపు వెంకటేశ్వర్లు, సామాల కోటేశ్వరరావు, మోర మల్లయ్య, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి-3 ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ మండల నాయకులు మరికంటి రేణుబాబు, పగిడికత్తుల రాంబాబు తదితరులు మృతురాలు బాబులక్ష్మీ భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలు బాబులక్ష్మీ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మృతురాలు కొమ్మనబోయిన బాబులక్ష్మీ భౌతికకాయంను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.



## చెక్‌బౌన్స్ కేసులో మురళీధర్‌రావుకు జైలుశిక్ష

**కొత్తగూడెం లీగల్, జూలై 30 - (ప్రభాతవార్త):** చెక్‌బౌన్స్ కేసులో మురళీధర్‌రావుకు సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కే.సాయిశ్రీ మంగళవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెంకు చెందిన న్యాయవాది ఇలమోలు ఉదయభాస్కర్‌రావు వద్ద జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్‌కాలనీకి చెందిన నూతలపాటి మురళీధర్‌రావు రూ.25 లక్షలు నగదు అప్పుగా తీసుకొని ప్రామిసరీ నోటు రాయించి ఇచ్చాడు. ఆ ప్రాంసరీ నోటు ద్వారా డబ్బులు తిరిగి చెల్లించనందున ఖమ్మం 6వ అదనపు జిల్లా కోర్టులో ఓఎస్ 115, 2013 దావ వేయగా, అట్టి దావా 28.04.2017న డిక్రీ అయింది. డిక్రీ అయినప్పటికీని డబ్బులు తిరిగి చెల్లించకుండా 2017 డిసెంబర్ 15వ తేదీన రూ.20 లక్షల చెక్కు తన ఖాతా ద్వారా తీసుకోమని రాసి ఇచ్చాడు. కానీ అట్టి చెక్కును బ్యాంకులో జమ చేయగా సరిపడా నగదు లేకపోవడంతో చెక్‌బౌన్స్ అయింది. లీగల్ నోటీసు ద్వారా మురళీధర్‌రావుకు నోటీసు ముట్టినప్పటికీని ఎటువంటి సమాధానం లేనందున కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టులో కేసు విచారణ అనంతరం మురళీధర్‌రావుపై నేరం రుజువు కాగా రూ.20 లక్షలు నష్టపరిహారంతో పాటు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. ఫిర్యాదు దారు తరపున న్యాయవాది రమేష్‌కుమార్ మక్కడ్ వాదించారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ



**పాల్వంచ టౌన్, జూలై 30 - (ప్రభాతవార్త):** మండలంలోని అంగన్‌వాడీ కేంద్రానికి కేటీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ పూనెం రాంబాబు,. కౌశిక్, కార్తీక్ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యాన్ కొనుగోలు చేసి అందించారు. పుల్లయ్యగూడెం అంగన్‌వాడీ కేంద్రానికి అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్ కోరం వీరభద్రమ్మ, పంచాయతీ యువత కోంద్రు శ్రీనివాస్, శెట్టిపల్లి రాంబాబు, రవీందర్, నీరుడు రామకృష్ణ, వీరప్రసాద్, వజ్జా జోనాధన్, గొంగి ప్రశాంత్, కోచర్ల నరేష్, గార్రె ప్రవీణ్‌లు పాల్గొన్నారు.




## భక్తిభావం పరవశింపజేసేలా శ్రీరామ నామ భజన

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం భద్రాద్రి హరిహర క్షేత్రం అయ్యప్పస్వామి వారి దేవాలయంలో పశ్చిమగోదావరి జిల్లా అర్ధవరం శివరమణ క్షేత్రం భక్త బృందం ఆద్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుంచి మంగళవారం వరకు నిర్వహించిన శ్రీరామ జమ రామ జయ జయ రామ అంటూ శ్రీరామ నామం అంటూ నిర్వహించిన భజన భక్తిభావం పరవశించేలా సాగింది. ఈ భజనలో పట్టణ వాసులు పాల్గొని శ్రీరామ నామం పఠించారు. పాతపాటి సత్యనారాయణ, కళ్ళేపల్లి బలరామరాజు, సావిత్రి, కళ్లేపల్లి వరలక్ష్మి, గాదిరాజువల్లి, వేగేశ్న వెంకటలక్ష్మి, రుద్రరాజు, సుబ్బమ్మదండు, వరలక్ష్మి, భక్తబృందం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేత్రదానకర్ణుడు ...!

**-తాను మరణించినా మరొకరికి చూపు ప్రసాదించిన ఘనుడు**

**-శోకసంద్రంలోను కుటుంబసభ్యుల దయాగుణం అభినందనీయం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



"సర్వేంద్రియానం నయనంప్రధానం". అని నానుడి అంతటి ప్రాధాన్యం కలిగిన నయనాలు లేక అంధులు తమ జీవితాలను చీకట్లోనే వెల్లదీస్తారు. అటువంటి తరుణంలో మరణించి బతకాలనే గొప్ప సంకల్పం, మూఢ నమ్మకాలకు, ఎటువంటి ఆచారాలకు తావు ఇవ్వకుండా శోకసంద్రంలోనూ ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం నిజంగా అభినందనీయం. వివరాలలోకి వెళితే ... భద్రాచలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అగర్వాల్ ఐ బ్యాంకు ద్వారా ఎవరైనా మృతిచెందితే 8 గంటల లోపు వారి కుటుంబసభ్యుల అంగీకారంతో అక్కడే నేత్రాలను తీసుకుని అంధత్వంతో ఉన్న మరొకరికి కంటి చూపును ప్రసాదిస్తున్నారు. ఈ తరుణంలో పట్టణానికి చెందిన కొణిజర్ల వెంకట నాగేశ్వరరావు (48) సోమవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబసభ్యులను అగర్వాల్ ఐ బ్యాంకు సభ్యులకు విషయం తెలపగా శోకసంద్రంలోను నేత్రదానానికి అంగీకరించారు. వెంటనే కొణిజర్ల నాగేశ్వరరావు నేత్రాలను ఆపరేషన్ చేసి తీసుకుని మరో ఇద్దరు అంధుల జీవితాలలో వెలుగులు నింపనున్నట్లు ఐ కేర్ ఆసుపత్రి సభ్యులు వెల్లడించారు. తాను మరణించినా లోకాన్ని కన్నులారా చూడడం, తమ కుటుంబసభ్యుల దయాగుణానికి, మానవతాదృకృధానికి నిదర్శనం. విషయం తెలుసుకున్న పట్టణ వాసులు, ప్రముఖులు ఆ కుటుంబాలను సభ్యులను పరామర్శించి, ఓదార్చి అభినందిస్తున్నారు. ఆదర్శనీయమైన ఈ నిర్ణయాన్ని అందరూ పాటించాలని సూచిస్తున్నారు.

## దివ్యాంగులకు బస్‌పాసుల మేళా

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ఆధ్వర్యంలో ఆగష్టు 1వ తేదీన దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్ మేళా ను నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయితీ సబ్‌పాసులతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలర్స్ బస్సులో 50 శాతం రాయితీలపై రాష్ట్ర మంతటా దివ్యాంగులు ప్రయాణించవచ్చునని అన్నారు. ఈ రాయితీ బస్సు పాసుల కోసం దివ్యాంగులు, సదరం సర్టిపికేట్,ఆధాకర్‌కార్డు, జిరాక్సులతో పాటు ఒక పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో పాటు రూ.50లు వెంట తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 7382857119,9492309101, 9849560226 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# గ్రామసభల ఆమోదం తరువాతే పోడు భూములకు హక్కు పత్రాలు జారీ

**-అటవీ భూముల్లో చెట్లను తొలగించి వ్యవసాయం తగదు**

**-పోడు పట్టాలు పొందిన భూముల్లోనే పంటలు పండించుకోవాలి**

**-వివాదాస్పద పోడు భూములను పరిశీలన**

**-కాలినడన అడవిలో పయనించి పోడు భూములు సందర్శించిన జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఏజెన్సీలోని అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి గ్రామసభల్లో చేసిన తీర్మాణం ప్రకారం గిరిజన రైతులకు పోడు భూములపై ప్రత్యేకంగా సర్వే చేసి డీఎల్‌సీ సమావేశంలో ఆమోదించిన తరువాతనే గిరిజన రైతులకు పోడు వ్యవసాయం చేసుకోవడానికి హక్కు పత్రాలు ప్రభుత్వం అందించిందని, భూమి హక్కుపత్రాలు ఎంత వరకు ఉన్నాయో .. అంతవరకే రైతులు సాగు చేసుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్



వీ.పాటిల్ రైతులకు సూచించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం అటవీ రేంజ్ పరిధిలో పైడిగూడెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తాము పోడు వ్యవసాయం చేసుకోకుండా ఫారెస్టు అధికారులు అడ్డుకుంటున్నారని, 23 మంది గిరిజన రైతులు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. హై కోర్టు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్‌తో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో దుమ్ముగూడెం మండలంలో పర్యటించి రైతాంగంతో మాట్లాడారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో సుదీర్ఘంగా కాలినడకన వాగులు, వంకలు దాటుకుంటూ ప్రయాణించి పోడు భూములను పరిశీలించారు. పోడు భూములపై ప్రతి అంశం ఫారెస్టు అదికారులను, గిరిజన రైతులను వివరాలు అడిగి భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతాంగంతో మాట్లాడుతూ .. డీఎల్‌సీ సమావేశంలో ఆమోదించిన ప్రకారం సర్వే నెంబర్‌తో సహా పట్టాపాసుపుస్తకంలో భూములను నమోదు చేయడం జరిగిందని, గతంలో ఫారెస్టుకు సంబంధించిన చెట్లను నరికి పోడు వ్యవసాయం చేసుకుంటూ గిరిజనులకు హక్కుపత్రాలు ఇచ్చిన తరువాత హక్కుపత్రాల్లో ఉన్న భూమినే కాకుండా అటవీ భూముల్లో ఉన్న చెట్లను నరికి వ్యవసాయం చేయడం తగదని ఫారెస్టు అధికారులు, వ్యవసాయ పంటలను ధ్వంసం చేస్తున్నారని రైతులు హై కోర్టులో పిటీషన్ చేయడం, తీరా భూములు పరిశీలించాక వారికి పట్టాలు పొందిన భూమినే కాక అటవీ భూమిని ఆక్రమించుకున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు కలెక్టర్ బృందం రైతులకు వివరించారు. పట్టా పాస్‌పుస్తకం ఉన్న భూమి గురించి వాటి వివరాల గురించి అక్కడి గిరిజన రైతాంగానికి వివరంగా అధికారులు వివరించారు. ఇక ముందు ఫారెస్టు భూమిలో ఉన్న చెట్లను నరికి నాశనం చేయవద్దని, మీ హక్కు పత్రాలు పొందిన భూముల్లోనే పంటలు పండించుకోవాలని, వర్షాధార పంటలే కాకుండా తక్కువ పెట్టుబడితో, ఎక్కువ లాభాలు వచ్చే చేపల చెరువులు, మునగ, పండ్ల తోటలు, కూరగాయలను పండించి కుటుంబాలను పోషించుకోవాలని గిరిజన రైతులు వృద్ధిలోకి రావాలని, ఫారెస్టు వారితో ఏమైనా సమస్య ఉంటే జిల్లా అదికారుల దృష్టికి తీసుకురావాలని రైతులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, దుమ్ముగూడెం తహసిల్దార్ మణీధర్, ఎఫ్ఆర్‌వో కనకమ్మ, పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కారుణ్య చిల్డ్రన్స్ హోంలోని పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో గల కారుణ్య చిల్డ్రన్స్ హోమ్‌లోని 54 మంది అనాధ పిల్లలకు నిత్యావసర్తువలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి మాట్లాడుతూ ... తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారికి ఆశ్రయాన్ని కల్పించి, వారి బాగోగులు చూసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పుతున్న ఆశ్రమ నిర్వహకులను అభినందించారు. ఈ ఆశ్రమంలోని పిల్లలకు సహాయ సహాకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. పిల్లలకు తమ వంతు సహాయం అందించేందుకు 9912999416ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వహకులు బీ.సాయికుమార్, చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, కోమటిరెడ్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో ఉత్తమ డ్రైవర్‌లు సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



టీజీఎస్ఆర్టీసీ ప్రమాద రహిత వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఉత్తమ ప్రమాద రహిత డ్రైవర్‌లకు మంగళవారం టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఘనంగా సన్మానించారు. సుమారు 14 సంవత్సరాల నుంచి టీ.తాతాజీరావు, సుమాగా 13 సంవత్సరాల నుంచి కే.యాకేశ్వరరావు, 19 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా విధులు నిర్వహిస్తున్న ఘనంగా సన్మానించారు.

## తపాలా కార్యాలయం ద్వారా ప్రజలకు విస్తృత సేవలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::




గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ కార్యాలయాలలో ప్రజల కోసం తపాలా శాఖ అనేక రకాల సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చిందని భద్రాచలం పోస్టల్ నార్త్ సబ్ డివిజన్ ఏఎస్పీ ఐ.అశోక్‌కుమార్ ప్రజలకు వివరించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతారాంపురం బ్రాంచ్ పోస్టాఫీసులో తపాలా శాఖ భద్రాచలం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో డీసీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంత పోస్టాఫీసులో లభిస్తున్న అన్ని రకాల పీవోఎస్‌బీ ఇన్సూరెన్స్ బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు. గ్రామీణ చిన్న మొత్తాల పొదుపు సేవింగ్ ఎకౌంట్, టీపీఎఫ్, డీడీ, ఎస్ఈఎస్ఎస్, ఎంఎస్ఎస్‌సీతో అధిక వడ్డీ గ్రామీణ తపాలా జీవిత భీమా ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత పథకం పీఎల్ఐ పొందవచ్చునని వివరించారు. ఐపీపీబీ ద్వారా జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి 526 ప్రీమియంతో రూ.10లక్షల భీమా, 755తో రూ.15లక్షల భీమా పొందవచ్చునని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి తపాలా కార్యాలయాలలో ఈ పథకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ పథకాలను తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం వివేక్, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్.ఎం.నంజాత, ఎంవోలు ఆనందగోపాల్, దుర్గాప్రసాద్, కోటరెడ్డి, సాగర్, పలువురు పోస్టల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ పొందుతున్న అధికారులకు సన్మానం







**రుద్రంపూర్, జూలై 30 - ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఈ నెల 31వ తేదీన పదవీ విరమణ చేస్తున్న అధికారులు కార్పోరేట్ చీఫ్ సేఫ్టీ జీఎంగా విధులు నిర్వహిస్తున్న గురవయ్య, ప్రధాన ఆస్పత్రిలో అడిషనల్ సీఎంవోగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ విక్టర్ వందనం, కొత్తగూడెం ఏరియాలోని ఎంవీటీసీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బీవీఎస్ శర్మ, పదవీ విరమణ సందర్భంగా ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ నాయకులతో కలిసి వారికి శాలువ కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. వీరు కంపెనీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ఉద్యోగులకు తోటి అధికారులకు, సూపర్‌వైజర్లకు ఎనలేని సేవలు అందించారని, పనిలో భాగంగా మెలకువలు అందించారని పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఎల్లప్పుడు కుటుంబ సభ్యులతో ప్రశాంత వాతావరణంలో నిండునూరేళ్ల జీవించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ త్యాగరాజు, సీనియర్ అండర్ మేనేజర్ కలవల చంద్రశేఖర్, ఆల్బర్ట్, భీముడు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, నటరాజ్, శనిగరపు కుమార్, డి.శంకర్‌బాబు, ఖమ్మంపాటి కోటేశ్వరరావు, బ్రాంచి కార్యదర్శులు విప్లవరెడ్డి, అశోక్, జెల్లి కిరణ్, సకినాల సమ్మయ్య, భానుకమల్, సూపర్‌వైజర్లు రవీందర్, వై.రవి, నాగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతువేదికలో రుణమాఫీ సంబురాలు



**చంద్రుగొండ, జూలై 30 - ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చంద్రుగొండలోని రైతువేదికలో రుణమాఫీ సంబురాలు మంగళవారం నిర్వహించారు. ఎన్నికల నేపద్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు సంబంధించిన వ్యవసాయ రుణాలను విడతల వారీగా రుణమాఫీ చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో రెండో విడతగా రూ.1.5 లక్షల వరకు రుణాలను మాఫీ చేసింది. మాఫీ చేసిన మొత్తం రైతులకు సంబంధించిన బ్యాంకు అకౌంట్లలో జమచేసింది. రుణమాఫీ జాబితా విడుదల నేపద్యంలో ఏవో వినయ్, ఏఈవో విజయ్, శ్రీనివాస్, భానుతో పాటు రైతులు పాల్గొన్నారు.

## రైతులందరి రుణాలు మాఫీ చేయాలి: బీఆర్ఎస్



**చంద్రుగొండ, జూలై 30 - ప్రభాతవార్త:** పట్టా పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తింపజేయడం సరికాదని, రైతులందరికీ రుణాలు మాఫీ చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖాధికారి వినయ్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టాదారు పుస్తకాలు లేని రైతులు వందల సంఖ్యలో ఉన్నారన్నారు. అడంగల్ పహణీలపై రుణాలు తీసకున్న రైతులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, ప్రభుత్వం సత్వరమే స్పందించాలని నాయకులు నల్లమోతు వెంకటనారాయణ, మేడా మోహన్‌రావు,నరుకుళ్ల వాసు, దశరథ్, రాములు పాల్గొన్నారు.

## గణేశ ఆలయ ఇంఛార్జిగా బాద్యతల స్వీకరణ



**కొత్తగూడెం టౌన్, జూలై30 - ప్రభాతవార్త:** శ్రీ విజయవిఘ్నేశ్వరస్వామి ఆలయ ఇంఛార్జిగా రజనీకుమారి బాద్యతలను స్వీకరించారు. దేవాదాయ - ధర్మదాయశాఖ ఇన్సిపెక్టర్ బేల్‌సింగ్ ఆదేశాల మేరకు బుధవారం కొత్తగూడెంలోని ఆలయం ఉదయం 11.30గంటలకు ఆమె బాద్యతలను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యకళాశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆ కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో భాగంగా విద్యార్థులతో కలిసి పెద్దతండా గ్రామం రేగళ్ల పీహెచ్‌సీలో మంగళవారం కుటుంబ దత్తత కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 2వ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు ఇంటింటికి సర్వే నిర్వహించి జనాభా వివరాలు, ఆంత్రోపోమెట్రీ కొలతలను నమోదు చేసి గ్రామంలోని కుటుంబ సభ్యులందరికీ అంటువ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులను గూర్చి పరీక్షించారు. ఈ కార్యక్రమంలో 340 కుటుంబాలను, అందులో మొత్తం 1298 మంది జనాభాకు పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనిత మెల్డీ, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ మనోహర్ ప్రకాష్, డాక్టర్ భూపతిరెడ్డి, డాక్టర్ జశ్వంత్, ఎంఎస్‌డబ్ల్యూ భద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ఆమని, కృష్ణవేణి, లక్ష్మీభాయ్, ఎల్‌టీ విష్ణు, సహాయ సిబ్బది పాల్గొన్నారు.

## నేడు బీఎస్ఎన్ఎల్ ర్యాలీ

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై30 - ప్రభాతవార్త:** బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అందిస్తున్న మెరుగైన సేవలు, నూతన వినియోగదారులను ఆకర్షించడంలో భాగంగా ర్యాలీని నిర్వహిస్తున్నట్లు సంస్థ ఏజీఎం సుభాష్, ఎస్‌డీఓ సక్రు తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్, గణేశ్ దేవాలయం, పాతబస్‌డిపో మీదుగా లక్ష్మీదేవిపల్లి సెంట్రల్‌పార్కు వరకు మోటారు సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పిస్తారన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై బీజేపీ, ప్రధాని మౌనం వీడాలి

**కొత్తగూడెం అర్బన్, జూలై 30 - ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై బీజేపీ, దేశ ప్రధాని మోడీ మౌనం వీడాలని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు అన్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్ సమావేశాలు జీరో అవర్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చర్చకు పెట్టే విధంగా కృషి చేసి తన చిత్తశుద్ధి చాటుకోవాలని ఆయన కోరారు. మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఆగస్టు 8,9 తేదీల్లో ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారని, అందరూ తరలిరావాలన్నారు. లక్షల మంది మాదిగల సభలో దేశ ప్రధాని మోడీ పాల్గొని ఎస్సీ వర్గీకరణ చేసే బాద్యత తీసుకుంటానని, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చి మరోమారి అధికారంలోకి వచ్చిన తర్వాత మోదీ మాట తప్పడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో బిరియా భీమ్‌రాం, కలకోట శ్రీనివాస్, ఉలవులపుడి లక్ష్మీనారాయణ, కర్ణకంటి జాని, కేసుపాక సురేష్, సారయ్య, గణేష్, రాజేష్, నరేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## స్వాతంత్ర వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశం



**కొత్తగూడెం , జూలై30 - ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో ప్రకాశం మైదానంలో యేటా నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులతో సింగరేణి కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. సంస్థ ఏజీఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో స్వాతంత్ర్య వేడుకల్లో నిర్వహించాల్సిన సాంస్కృతిక కార్యక్రమాలు,పాల్గొంటున్న విద్యాసంస్థలు, విద్యార్థుల వివరాలను తెలుసుకున్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించడానికి సహకరించాలని ప్రతినిధులను కొరారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎంలు కే.శివకుమార్, జీకే.కిరణ్‌కుమార్, కమ్యూనికేషన్ అధికారి శ్రీనివాసరావు, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, స్పోర్ట్స్ సమన్వయకర్త పాస్‌నెట్, సేవా సమన్వయకర్త ఇజాజ్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో జూమ్ మీటింగ్



**కొత్తగూడెం, జూలై 30 - ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మంగళవారం వైద్యాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. జ్వరాల సర్వే నిర్వహించి పంచాయతీరాజ్ శాఖతో సమన్వయంతో రోగాల బారిన పడకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐహెచ్ఐపీ పోర్టల్‌ను నవీనీకరించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ స్పందన, డాక్టర్ చైతన్య, ఇమ్మానుయేల్ పాల్గొన్నారు.

## మండలంలో రెండో విడత రుణమాఫీ



**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో నిధుల విడుదలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. లోతువాగు రైతు వేదికలో ఉన్న దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా రైతులు సీఎం సందేశాన్ని విన్నారు. మండలంలో రూ.1.50 లక్షల వరకు రుణమాఫీ అయిన రైతులు మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏవో రాకేష్, ఏఈవోలు లత, పవన్, నవ్య, రైతులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో

**లక్ష్మీదేవిపల్లి, జూలై 30 - ప్రభాతవార్త:** మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నిర్మించిన సబ్ సెంటర్ భవనాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సందర్శించారు. పూర్తి రూపం దాల్చని సబ్ సెంటర్ భవనాన్ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. వినియోగంలోకి తేవాలని అన్నారు.

## స్వచ్ఛ కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లించాలి



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెతనత సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి రూ.10 వేలు వేతనాలు చెల్లించాలని, పరిహారం పేరుతో పనిచేస్తున్న కార్మికులకు సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు బండి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆటో కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ స్వామిని కలిసి వినతి పత్రఆన్ని అందించారు. గత ఐదు సంవత్సరాలుగా జీతభత్యాలు లేకుండా ఇంటింటి చెతనత సేకరణ చేస్తూ మున్సిపాలిటీకి అనేక అవార్డులను రావడానికి కారణమైన స్వచ్ఛ కార్మికులను వేతనాలు చెల్లించి ఆదుకోవాలని, జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లోస్వేచన కార్మికులకు రూ.10 వేలు వేతనం చెల్లిస్తున్నారని, అదే తరహాలో పాల్వంచ మున్సిపల్ స్వచ్ఛ కార్మికులకు కూడా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఇట్టి వెంకట్రావ్, వనచర్ల జకరయ్య, వల్లపు యాకయ్య, శనిగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, కార్మికులు ధరావత్ బాలాజీ, నాగరాజు, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

## బస్తీల్లోని మినీ వాటర్ పథకాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేవాలి

### - మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, జూలై 30 - ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా యుద్ధ ప్రాతిపదికన చరనయలు తీసుకోవాలని, నీటి సరఫరా విషయంలో అలసత్వం వహించొద్దని మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఫోన్‌లో ఆదేశించారు. తరచూ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని ఫిర్యాదులు వస్తున్నాయని, తక్షణమే సరఫరా సమస్యను అధిగమించి ప్రజల నీటి కష్టాలకు తీర్చాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను గుర్తించి తగిన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని మినీ వాటర్ పథకాలను కిన్నెరసాని నీటి పతకాన్ని పూర్తి స్తాయిలో వినియోగంలోకి తెచ్చి ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగించాలని ఆదేశించారు.

## బదిలీపై వెళ్తున్న ఎఫ్ఆర్‌వోకు సన్మానం



కొత్తగూడెం, జూలై 30 - ప్రభాతవార్త: వృత్తిపట్ల బాధ్యత, అంకితభావం, ఉన్నతాధికారుల పట్ల విధేయత కలిగినటువంటి ఉద్యోగులు ఎక్కడ విధులు నిర్వహించినా సంతృపినతకరమైన జీవితం గడుపుతారని రామవరం రేంజ్ ఫారెస్టు డీఆర్‌వో రామకృష్ణ అన్నారు. రామవరం రేంజ్ ఎఫ్ఆర్‌వోగా ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించిన జి.ఉమా బదిలీపై తల్లాడకు వెళ్తున్న సందర్భంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమెకు వీడ్కోలు పలికారు. అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. తన విధి నిర్వహణలో తనకు సహకరించినటువంటి సిబ్బందికి, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మస్తాన్ రాజు, డి.బలాజీ, అక్రం, సిబ్బంది ప్రసాద్, శ్రావణ్, మోహన్, సుమన్, రాము, సాగర్, మౌనిక, అరుణ, కల్పతిలు పాల్గొన్నారు.

## కౌడు పీరీల మొహరం ఊరేగింపు



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: పాత పాల్వంచలో గత వారం రోజులుగా కౌడు పీరీల మొహరం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి పీరీలను పాత పాల్వంచలోని పుర వీధుల్లో ఊరేగించారు. పూజా కార్యక్రమాలు ఊరేగింపులో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. కాంగ్రెస్‌నాయకులు కొండం వెంకన్నగౌడ్, వెంకటేశ్వర్లు, వజ్జల రాము, లక్ష్మణ్, నిర్వాహకులు, ముస్లీం నాయకులు ఖాజా మియా, బాబుమియా, అజ్మత్ ఆలీ, యాసిన్, నజీర్ బాషా, షాహిద్, హైదర్ ఆలీ, సోను, సతీష్, నాని, రషీద్, సమీర్, చోటు, ఖాసీం ఆలీ, హుస్సేన్, షకీల్, సాయి పాల్గొన్నారు.

## రోషయ్యచౌదరికి చిరుసత్కారం



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: అభినయ ఆర్ట్స్ హనుమ అవార్డ్స్ తిరుపతి వారు ఈ నెల 20 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన 24వ జాతీయ స్థాయి వార్షికోత్సవంలో భాగంగా బ్రహ్మర్షి విశ్వామిత్ర నాటకం వశిష్టుడు పాత్రలో ఉత్తమ సహాయ నటుడిగా జాతీయస్థాయి అవార్డును పాకాలపాటి రోశయ్య చౌదరి అందుకున్నారు. ఈ సందర్భంగా పాకాలపాటి కృష్ణయ్య కళాపీఠంలో పాల్వంచ కళాకారులు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, రంగస్థల నటుడు, గాయకుడు ఖాసీం, శ్రీపాద సత్యనారాయణ, రాంమోహన్‌రెడ్డి, మహబూబ్, మోలా, రసూల్, మీరా, మోహన్, విజయ్, రాంబాబు, రసూల్, బాలస్వామి, బాష పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో విద్యార్థుల ర్యాలీ



కొత్తగూడెం అర్బన్, జూలై 30 - ప్రభాతవార్త: విక్షాసప్తాహ్‌లో భాగంగా మంగళవారం జిల్లాలోని టేకులపల్లి మండలం బొమ్మనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విద్యాంజలి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. తొలుత హెచ్ఎం మేకల జ్యోతిరాణి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి శిక్షా సప్తాహ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భవాని, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మీ, విజయ, తల్లిదండ్రులు సురేష్, రవీందబ్రాబు, అనీల్, బుజ్జి, నవగన్యా, నవ్యశ్రీ, సారిక, టీచర్ పద్మ, ఐఆర్పీ టీచర్ నీరజ, వలంటీర్ శారద, ఎండీఎం ఇంచార్జి సరోజ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లాఫైర్ ఆఫీసర్

కొత్తగూడెం, ప్రభాతవార్త:



జిల్లా ఫైర్ ఆఫీసర్‌గా క్రాంతికుమార్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. 2022లో బదిలీపై కొత్తగూడెం నుంచి హైదరాబాద్‌కు వెళ్లిన ఆయన పదోన్నతిపై మరలా ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సుజాతనగర్‌లో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## ధోబీ పోస్టులను స్థానిక రజకులకే కేటాయించాలి



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లలోని ధోబీ పోస్టులను స్థానిక రజకులకే కేటాయించాలని కలెక్టరేట్ ఎదుట చేస్తున్న ధర్నాకు జిల్లా రజక సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. దర్నాలో పాల్గొని మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కాంగ్రెస్ నాయకులు కొమర్రాజు విజయ్, చింతా నాగరాజు, సాంబయ్యలు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో పదవికే వన్నెతేవాలి



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: ప్రజలచే ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు చేరువలో ఉంటూ పదవికే వన్నె తేవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. కొత్వాల రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా మొదటిసారిగా సమావేశానికి వచ్చిన సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మడివి సరస్వతి, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో కుడుములు విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధిహామీ పీవో రంగా, వైస్ ఎంపీపీ మార, ఎంపీటీసీలు వీర మోహన్‌రావు, ఉండ్రాతి రవి, కే.నాగమణి, మూడ్ ఉషారాణి, అచ్చా శోభారాణి, నేజీ, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



పాల్వంచ టౌన్, జూలై 30 - ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనా సాగిస్తుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం రూ.1.50 లక్షల లోపు రుణమాఫీని హర్షిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఒకే దఫా రూ.2 లక్షలు రుణమాఫీ చారిత్రాత్మకమన్నారు. ఇప్పటి వరకు మూడు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వాలే రూ.2 లోల రుణమాఫీ చేశాయన్నారు. రనైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు ఇన్సూరెన్స్, 24 గంటల ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌కే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, నూకల రంగారావు, ఎల్‌డీఎం బద్ది కిషోర్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కనగాల నారాయణరావు, కాపర్తి వెంకటాచారీ, కే.నాగిరెడ్డి, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజులు పాల్గొన్నారు.

# పదేళ్ళుగా 'మృత్యుంజయుు' ని పట్టించుకోని పాలకులు

- దాతల సహకారాలతోనే అంతా సాగుతున్న వైనం-అటకెక్కిన ప్రతిపాదిత వేదపాఠశాల ఏర్పాటు
- పాలకవర్గంతోఏర్పాటుతోనైనా అభివృద్ధికి కృషిచేయాలి- డిప్యూటీసీఎం 'భట్టివిక్రమార్క' కు భక్తుల విన్నపం





మధిర,జూలై30ప్రభాతవార్త

కాశీపవిత్రత కలిగిన మహాదేవుని ఆలయంగా ప్రసిద్ధిపొందిన మధిరలోని శ్రీమృత్యుంజయస్వామి ఆలయానికి గత పాలకులు పదేళ్ళకాలం కనీస నిధులు కూడా కేటాయించకుండా అభివృద్ధిని పట్టించుకోకుండా నిర్లక్ష్యానికి గురిచేసారు. కేవలం భక్తులు, దాతల నుండి సేకరించిన నిధులతోనే ఆలయానికి తుదిమెరుగులు దిద్దడంతో ఆలయానికి శోభసంతరించుకుంది. ఈ అలయాభివృద్ధికి, వేదపాఠశాల నిర్మాణానికి ఉమ్మడిరాష్ట్ర పాలనలో ప్రతిపాదిత పనులు ఆమోదం పొందినా రాష్ట్రం ఏర్పడిన తరువాత వాటిని పట్టించుకున్న దాఖలాలు మృగ్యమయ్యాయి.

ఉద్యమాల చరిత్రనేపధ్యంతో పాటు ఆధ్యాత్మిక ప్రాంతంగా గుర్తింపుపొందిన మధిర ప్రాంతంలో ఎండోమెంట్‌శాఖ ద్వారా ఆలయాల అభివృద్ధికి గడిచిన పదేళ్ళకాలంలో జరిగిన ఒనగూరిన అభివృద్ధి శూన్యమని చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో తిరుమల తిరపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే పలు కార్యక్రమాలు, ఆలయాల అభివృద్ధి పనులు, కళ్యాణమండపాల నిర్మాణాలు, సామూహిక కళ్యాణాలకు సంబందించి 2009-14 మద్యకాలంలో ప్రభుత్వంలో డిప్యూటీ స్పీకర్‌గా కీలకభూమికపోషించిన ప్రసుత్త తెలంగాణ ఉపముఖ్యమంత్రి మృత్యుంజయస్వామి ఆలయ ప్రాశస్త్యాన్ని, ఎర్రుపాలెం మండలంలోని జమలాపురంలో వేంచేసి ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రస్ఫుటం చేసే దిశగా టిటిడి ఆధ్వర్యంలో ఈప్రాంతంలో వేదపాఠశాలతో పాటు వందల ఏళ్ళనాటి వైష్ణవ ఆలయం శ్రీకోదండరామాలయం పునర్నిర్మాణంకు ప్రతిపాదనలు చేయడం, నాటి పాలకవర్గంలో సభ్యునిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య ద్వారా అనుమతులు మంజూరుకావడం జరిగింది. అయితే రాష్ట్ర విభజన, రాజకీయకారణాలు ప్రభుత్వ మార్పు తదితర అంశాలు ఈఅంశాలను తెరమరుగుచేసాయి. పదేళ్ళపాలం కొనసాగిన గత ప్రభుత్వ కాలంలో ఆలయాల అభివృద్ధిపై పాలకులు దృష్టిసారించిన దాఖాలు మృగ్యమే అనిచెప్పవచ్చు.

గడిచిన రెండేళ్ళుగా పాలకవర్గం లేక ఆలయ అభివృద్ధిపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. అనివార్యకారణాల నేపధ్యంలో ఆలయానికి కమిటీ లేకపోవడంతో గతేడాది అధికారుల ఆధ్వర్యంలోనే శివరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరగగా, కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుకావడంతో ఈఏడాది ఆలయానికి కొత్తపాలకవర్గం ఏర్పాటు జరుగుతుందని అందరూ ఆశించినా, కమిటి నియామకాన్ని చేపట్టలేదు. ఇదిలా ఉండగా, మూడేళ్ళక్రితం పదవినిర్వహించిన వంకాయలపాటినాగేశ్వరరావు నేతృత్వంలో దాతల సహకారంతో మృత్యుంజయస్వామి ఆలయానికి తుదిమెరుగులు దిద్దడం, ధ్వజస్థంబం ఏర్పాటు ఉపాలయాల నిర్మాణం జీవోద్దరణ కార్యక్రమాలు కొనసాగాయి. అయితే అన్ని రకాలుగా అభివృద్ధికార్యక్రమాలకు దేవాదాయశాఖనుండి ఎటువంటి సహకారం లేకపోగా, దాతల ధాతృత్వపు నిధులతో కార్యక్రమాలను పూర్తిచేయడం గమనార్హం.

**వేదపాఠశాలను ఏర్పాటుచేయాలి :** ఉమ్మడి రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రెండు తెలుగురాష్ట్రాల్లో వేదపాఠశాలలు, ఆధ్యాత్మికకార్యక్రమాల నిర్వహణ, కళ్యాణమండపాల నిర్మాణాలకు అవకాశాలను కల్పించేది. ఆ అవకాశాలను అందిపుచ్చుకునే దిశలో నాటి డిప్యూటీస్పీకర్, ప్రస్తుత డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క ప్రసిద్ద చిన్నతిరుపతిగా భాసిల్లుతున్న జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామిదేవాలయ పరిధిలో బాగంగా మధిరలో ప్రతిపాదించిన వేదపాఠశాలకు ఆనాటి తితిదే పాలకమండలి అనుమతులిచ్చింది. ఇందుకు అవసరమైన స్థలాన్ని గుర్తించడం జరిగింది. ప్రస్తుతం మృత్యుంజయస్వామి ఆలయ అభివృద్ధిలో బాగంగా నాడు ప్రతిపాదిత వేదపాఠశాల ఏర్పాటుపై కూడా దృష్టిసారించడం ద్వారా మధిర ప్రాంతం ఆధ్యాత్మికశోభ సంతరించుకునే అవకాశం ఉంది.

**ఆలయకమిటీతో పాటు అభివృద్ధి చేయాలి :** మధిర ప్రాంతంలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన కాశీపవిత్రత కలిగిన మృత్యుంజయస్వామి ఆలయాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఆలాగే పాలకవర్గం ఏర్పాటుచేయడం ద్వారా అభివృద్ధికి సంబందించి ప్రతిపాదిత పనులను త్వరితగతిన నిర్వహించే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధిర అభివృద్దే లక్ష్యంగా విజన్ కలిగిన నేతగా ప్రజాప్రతినిధిగా ప్రభుత్వంలోనే ఉన్నత స్థాయిలో ఉన్న డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క ఈఅంశాలపై దృష్టిసారించాలని, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ప్రజలు,భక్తులు కోరుతున్నారు.

## మరిచిపోయిన పర్సుఅందచేసిన కండక్టర్

మధిర,జూలై30ప్రభాతవార్త



బస్‌లో ఎక్కిన ప్రయాణీకురాలు తాను దిగిపోయే సందర్భంలో బస్‌లో మరిచిపోయిన బ్యాగును కండక్టర్ అర్టీసి అధికారుల సమక్ష్యంలో తిరిగి అంద చేసారు. మంగళవారం ఉదయం మధిర నుండి హైదరాబాద్‌కు బయలుదేరిన బస్‌లో నార్కట్‌పల్లిలో ఎక్కి హైదరాబాద్‌లోని దిలిప్‌నగర్‌లో దిగిపోయిన లత అనే ప్రయాణీకురాలు తన బ్యాగును మరిచి పోయింది. దీనిని గుర్తించిన కండక్టర్ పత్తేపురపు అనూష హైదరాబాద్ సిబిఎస్ బస్టాండ్‌లో కంట్రోలర్‌కు పర్సును అందచేసి, దానిలో గుర్తించిన సమాచారం మేరకు ప్రయాణీకురాలికి సమాచారం అందించి పర్సును అప్పగించారు. ఈ పర్సులో ఆధార్‌కార్డుతో పాటు రూ.6750ల నగదు ఉన్నాయి. తన పర్సును తిరిగి అప్పగించడం పట్ల కండక్టర్‌ను ఆర్టీసి అధికారులు, లత అభినందించారు.

## కళాశాల విద్యార్థులకు దుస్తుల వితరణ

మధిర,జూలై30ప్రభాతవార్త

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయుడు పారుపల్లివెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలకు దుస్తులను , అవసరమైన 64 బేంచీలను కూడా స్వంత ఖర్చులతో వితరణగా అందచేసారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.జయదాస్ పలువురు మాట్లాడుతూ గడిచిన రెండేళ్ళుగా స్వంత ఖర్చులతో పారుపల్లి తన వంతుగా చేస్తున్న సేవల పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాదవరపు నాగేశ్వరరావు,విశ్రాంత అధ్యాపకుడు డిఎల్.వీరభద్రరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం

బోనకల్, జులై 30, ప్రభాతవార్త

జులై 30 ప్రపంచ మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ చైల్డ్ రైట్స్ అండ్‌యు సంస్థ సహకారంతో మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందాపురం (ఎల్) గ్రామంలోని ఉన్నత పాఠశాలలలో మాన అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కల్పించారు. స్థానిక పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు అక్రమ రవాణాకు గురి కాకుండా తీసుకునే చర్యలను వివరిస్తూ ముఖ్యంగా పిల్లలు అపరిచితులను నమ్మరాదని, పిల్లల అక్రమ రవాణాలో మధ్యవర్తులు గురి చేసే ప్రలోభాల గురించి వివరించారు. అలాంటి సందర్భాలు ఎదురైతే తక్షణ సాయం కోసం పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ 100 కాని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ కానీ కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది కేవలం మనుషుల రవాణా మాత్రమే కాకుండా అవయవాల మార్పిడి, బాల బాలికలను బలవంతంగా కార్మికులుగా మార్చడం, వ్యభిచారంలోకి నెట్టివేయడం, భిక్షాటన, దొంగతనాలు చేయించడం, డ్రగ్స్ లాంటివి అమ్మకాలు చేయించడం వంటివి కూడా అక్రమ రవాణా కిందకే వస్తాయని అన్నారు. ఎఫర్ట్ సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ కరుణ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు బాల కార్మికులుగా ఉన్నవారు, తప్పిపోయిన పిల్లలు, ప్రేమ, ఆకర్షణకు త్వరగా గురయ్యే పిల్లలు, వీధుల వెంబడి తిరిగే పిల్లలు, అనాథ కుటుంబాలకు చెందిన పిల్లలు, ఎక్కువగా అక్రమ రవాణాకు గురి అవుతున్నారని తెలిపారు. తమ సంస్థ చైల్డ్ రైట్స్‌అండ్‌యు సంస్థ సహకారంతో ఈనెల 29, 30, 31 తేదీల్లో ప్రపంచ మానవ అక్రమ రవాణాకు సంబంధించి అన్ని గ్రామాల్లో ఉన్న కమ్యూనిటీ సభ్యులకు ,యుక్త వయస్సు బాల బాలికల సమూహాలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యాక్టివిటీ లెర్నింగ్ సెంటర్ ఇన్‌చార్జి లాల్‌బి తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్



ఎర్రుపాలెం, జూలై 30, ప్రభాతవార్త :

తెలంగాణ రైతులకు 2వ విడత రూ. 1,50,000లు లోపు రుణమాఫీ విడుదల సందర్భంగా మీనవోలు గ్రామ పంచాయితీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ రైతులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ తెలంగాణ రైతులకు రూ. 1,50,000లు లోపు రుణమాఫీ చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకొని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ, రైతులు తరుపున సీఎం, డిప్యూటీ సీఎంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్‌రెడ్డి, బండారు నర్సింహారావు, మండల సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు, కిసాన్ సెల్ అధ్యక్షులు తలుపురెడ్డి నాగిరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్‌గాంధీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు కంచర్ల వెంకటనర్సయ్య, గుడేటి బాబురావు, పిల్లిబోసు, శీలం వెంకటరామిరెడ్డి, యన్నం పిచ్చిరెడ్డి, మండల నాయకులు వెన్నపూస కృష్ణారెడ్డి, దేవరకొండ వెంకటరత్నం, షేక్ ఇస్మాయిల్, కుడుముల మధుసూదన్‌రెడ్డి, కర్నాటి సుదాకర్‌రెడ్డి, జంగా పుల్లారెడ్డి, ముక్కర సంజీవరెడ్డి, మేరీ చెన్నయ్య, దుద్దుకూరి తిరుపతిరావు, లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నందు, వెంకటేశ్వర్లు, మదన్‌మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రపుల్‌కుమార్, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ప్రీతంని కలిసిన బొబ్బిళ్ళపాటి

ఎర్రుపాలెం జూలై 30, ప్రభాతవార్త :



ఇటీవల నూతన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతంని హః దరాబాదులోని వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు, రాష్ట్ర నాయకులు ఊట్కూరి కుమార్, వేమిరెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మండల క్రీడల నిర్వహణ పరిశీలన

మధిర,జూలై30ప్రభాతవార్త

మండల స్థాయిలో క్రీడల నిర్వహణకు సంబందించి మండల పరిధిలోని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల హెచ్‌ఎంలు, పిఇటిలతో ఎంఇవో వై.ప్రభాకర్ మంగళవారంపట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాలలో పరిశీలన చేసారు. ప్రతి ఏడాది పాఠశాలల క్రీడలను నిర్వహించేక్రమంలో క్రీడల నిర్వహణకు ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి ఆర్గనైజింగ్ సెక్రెటరీ వై.చిన్ని, హెచ్‌ఎంలు సిహెచ్.మురళీమోహన్, కె.నారాయణదాస్, సి.భీమరాజు,శ్రీహరి, పిడిలు బి.చైతన్య,ఎం.అపర్ణ, బి.శ్రీనివాసరావు, ఓ.వేణుగోపాల్‌రావు,ఎం.మాధవరావు,కె.సునీల్‌కుమార్,ప్రభాకర్,కె.సైదుల ు,కె.లక్ష్మణ్,సిహెచ్.నీలిమ,శివ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత లోపం

**బదిలీ అయినా కూడా సీటు వదలని వైనం**

**దశాబ్దాలుగా ఖమ్మంలో తిష్టవేసిన అక్రమార్కులు**

**ఓడి పేరుతో మతలబులు**

**బేరసారాలకు దిగుతున్న ఉద్యోగ సంఘం నేతలు**

**జిల్లాలో ఉద్యోగుల బదిలీల్లో పదనిసలు**

ఖమ్మం, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత లోపించింది. రాజకీయ అండదండలు, యూనియన్ నేతల బేరసారాలతో బదిలీల ప్రక్రియ పక్కదారి పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగుల బదిలీల అంశం కాస్త ఆబాసుపాలు అవుతోంది. జిల్లా కలెక్టరేట్ కేంద్రంగా అనేక మంది ఉద్యోగులు, సిబ్బంది నిబంధనల మేరకు బదిలీలు చేపట్టాల్సి ఉంది. కొందరు ఉద్యోగులకు కేటాయించిన స్థానాలకు ఇప్పటికే వెళ్లిపోయారు. సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను సీనియారిటీ ప్రకారం బదిలీల అప్షన్‌లో స్థానచలనం చేయాల్సి ఉంది. ఈ అంశంలో ఇప్పటికే అనేక మంది ఉద్యోగులు వారికి కేటాయించిన స్థానంలో బాధ్యతలు చేపట్టారు. కానీ రెండు వైపులా చేయిచాచే కొందరు ఉద్యోగులు జిల్లాలోనే తిష్టవేసేందుకు పైరవీలు సాగిస్తున్నారు. దశాబ్దాలు తరబడి ఒకే కార్యాలయంలో తిష్టవేసి పాతుకుపోయి ఉన్న కొందరు అక్రమార్కులు సీటు వదలడం లేదు. రాజకీయ నేతలను తలదన్నే రీతిలో పైరవీలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల వద్ద ఉద్యోగం చేయాల్సిన క్రిందిస్థాయి ఉద్యోగులే ఉన్నతాధికారులను ఎదురించే స్థాయికి వచ్చారంటే వారి పలుకుబడి పాచికలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో పైరవీలకు కొదవ లేకుండా పోయింది. ఓడి పేరుతో కొన్ని యూనియన్లు సిఫార్సుల లేఖలను పైసలు దండుకొని లేఖలు ఇస్తున్నారన్న అభియోగాలు వ్యక్తమవుతున్నాయి. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర స్థాయిలో కేవలం గుర్తింపు కల్గిన యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు మాత్రమే ఓడి వర్తించే వెసులుబాటు ఉండేది. కానీ ఓడి కాస్త అడ్డదారి తొక్కి ఆఫీసు బేరర్లు కూడా వర్తిస్తుందన్నా అంశాన్ని ఓడిసి పట్టి అడ్డగోలుగా సిఫార్సులు చేస్తుండటంతో బదిలీల పారదర్శకత పక్కదారి పట్టినట్లయింది. ఉన్నతాధికారులు ఈ సిఫార్సు లేఖలను పక్కన వేస్తున్నారు. వాటిని పరిగణలోకి తీసుకోవడం లేదు. అయిన కూడా జిల్లాలోని పాతుకుపోయే ఒదుకు సీటు వదలకుండా పెద్ద ఎత్తున పైరవీలు చేపడుతూ బేరసారాలకు దిగుతున్నా రన్నా ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో వారి పర్యటన సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పత్రికలకు చేరవేసేందుకు జిల్లా పౌరసంబంధాల శాఖ యంత్రాంగం నిరంతరం పనిచేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడున్న అధికారులు వారికి ఉన్న పని ఒత్తిడి కారణంగా సిబ్బందిని వెంటనే నియమించుకోవాల్సి ఉంది. రెండు దశాబ్దాల పాటు ఈ కార్యాలయంలోనే విధులు నిర్వహించిన ఏపిఆర్‌వో గత రెండు రోజుల క్రితం హన్మకొండకు బదిలీపై వెళ్లారు. ఆ స్థానాన్ని అర్హత కల్గిన మరోకరి చేత వెంటనే భర్తీ చేయాల్సి ఉంది. టైపిస్ట్ స్థాయి నుంచి మొదలుకొని ఏపిఆర్‌వో స్థాయి వరకు ఖమ్మంలోని అంచెలంచెలుగా ఎదిగారు. రెండు దశాబ్దాల పైగా ఖమ్మం డిపిఆర్‌వో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. గత రెండు రోజుల బదిలీపై హన్మకొండకు వెళ్లారు. అక్కడ బాధ్యతలు చేపట్టారు. ఆయన కూడా ఖమ్మం సీటుపై ఉన్న మక్కువతో ఆ సీటును వదలకుండా అనేక రకాలుగా పైరవీలు సాగిస్తూ ఇటు రాజకీయ నేతలు అటు యూనియన్ నేతల చేత జోరుగా పైరవీలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో సూర్యాపేట, ఇతర ప్రాంతాలకు ఇదే తరహా బదిలీపై వెళ్లిన వెను వెంటనే వారం గడవక ముందే తిరిగి యధస్థానంలో చేరిపోయారంటే పైరవీలు ఏస్థాయిలో పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని ఇటు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు అటు జిల్లా స్థాయిలో ఐఎఎస్ స్థాయి కల్గిన కలెక్టర్లు వీటిపై శాఖల వారీగా మానిటరింగ్ చేయాల్సి ఉంటుంది. అటువంటి



పరిస్థితుల్లో కమీషనర్‌ను కలెక్టర్‌ను వ్యతిరేకిస్తూ రాజకీయ నాయకుల పైరవీలతోనూ అదే విధంగా యూనియన్ నాయకుల ఇచ్చే లేఖల సిఫార్సులతో తిరిగి అదే స్థానంలో తిష్టవేసేందుకు పెద్ద ఎత్తున పాచికలు వేస్తున్నారంటే బదిలీల ప్రక్రియ ఎంత లోపభూయిష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో పౌర సంబంధాల శాఖ పటిష్ఠంగా పనిచేయాల్సి ఉంది. సాక్షాత్తు ఐఎన్‌పిఆర్ శాఖకు చెందిన మంత్రి ఈ జిల్లాకు చెందిన వారై ఉన్నప్పటికి బదిలీ అయిన స్థానాన్ని అర్హత కల్గిన వారితో భర్తీ చేయలేక పైరవీల కోసం చివరి వరకు వేచి చూసే దోరణి ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి ఆశాఖలో. తక్షణమే ఖాళీ అయిన స్థానంలో మరోకరి చేత భర్తీ చేసినప్పుడే ఐఎన్‌పిఆర్ శాఖ మంత్రికి అదే విధంగా ఆ శాఖ కమిషనర్‌కు గుర్తింపు ఉంటుంది. లేకపోతే పైరవీలకే పెద్దపీట వేసూ రెండు దశాబ్దాల తరబడి ఒకే చోట ఉన్నవారికే తిరిగి ఆ స్థానాన్ని కేటాయిస్తే నవ్వులు పాలు అయ్యే పరిస్థితి లేకపోలేదు.

జిల్లా వైద్యఆరోగ్యశాఖలో బదిలీల ప్రక్రియ గాడి తప్పుతోంది. ఈ శాఖలో పనిచేసిన కొందరు అధికారులు బదిలీలు అయినప్పటికి సీటు మాత్రం వదలడం లేదు. వివిధ రకాలుగా పైరవీలు సాగిస్తూ తిరిగి అస్థానాన్ని దక్కించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఖమ్మంజిల్లా నుంచి పక్కనే ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్లిన కూడా రెండు రోజులు గడవక ముందే పైరవీలు కొనసాగిస్తున్నారంటే ఆ సీటుపై ఉన్న పలుకుబడి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. రెండు చేతుల సంపాదించాలన్నా చెడు భావాలకు లోబడి నీతిగా నిజాయితీగా విధులు నిర్వహించాల్సిన ఉద్యోగానికే మచ్చతెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు. డబ్బు లేనిదే ఈ శాఖలో పని ముందుకు సాగడం లేదనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతు న్నాయి. కిందిస్థాయి ఏఎన్ఎం నుంచి మొదలుకొని జిల్లా ఉన్నతస్థాయి క్యాడర్ కల్గిన అధికారి పోస్టు వరకు పైరవీలతో నిండిపోతు న్నాయి. నిజాయితీ కల్గిన కొందరు అధికారులు బదిలీ అయిన చోటుకు వెళ్లి జాయిన్ అవుతున్నారు. కానీ కొందరు మాత్రం సీటు వదలకుండా పైరవీల్లో తలమునకలై తిరుగుతు న్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనూ ఇదే తంతు తినమరిగిన కొందరు ఉపాధ్యాయులు స్థానికంగా తిష్టవేసి బదిలీ ఉత్తర్వులు రాగానే రాజకీయ అండదండలు, యూనియన్ నాయకుల పైరవీలు బందుగణంతో పెద్ద ఎత్తున పైరవీలు సాగిస్తూ వారికి అనుకూలమైన స్థానానికి వచ్చేందుకు పైరవీలు చేపడుతున్నారు. పంతుల్లు అంటేనే నీతి నిజాయితీకి మారుపేరుగా ఆనాడు చెప్పుకునేవారు. నేడు పంతుళ్ల అంటేనే పైరవీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, గిరిగిరి వడ్డీ వ్యాపారం, ఉదయం 11గంటలకు పాఠశాలలకు వెళ్లడం గంట ముందే తిరిగి ఇంటి ముఖం పట్టడం వంటి పరిణామాలు వారిపై అవరోద ముద్ర వేసి ఉంది. లక్షలాది రూపాయల వేతనం కల్గిన ఉద్యోగం ఏదైనా ఉందంటే సుఖంగా కేవలం ఉపాధ్యాయ ఉద్యోగం అనే చెప్పుకుంటారు. అటువంటి పరిస్థితుల్లో అప్‌అండ్‌డౌన్ చేయలేక బదిలీ అయిన చోట ఉండలేక మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగం చేయలేక పైరవీలు సాగిస్తూ నచ్చిన చోటకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. ఈ సారి బదిలీల ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందనే చెప్పుకోవాలి. పారదర్శకత లోపించి నిజాయితి కల్గిన ఉద్యోగులకు అవరోదంగా తలపిస్తున్నాయి. పైరవీలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా కొంతలో కొంతైనా మార్పు రాక మానదు. కోరిన చోట ఉద్యోగం కావాలంటే దాని వెనుక ఉన్న మతలబు ఏమిటో ఉన్నతస్థాయి అధికారులే తెలుసుకోవాలి మరి.

# తాగునీటిలో దోమలు...పురుగులు







**-గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో కలుషిత నీరే దిక్కా..**


**-పట్టించుకోని హెచ్ఎం...తల్లిదండ్రుల ఆగ్రహం**

**-వెంటనే ట్యాంకులను శుభ్రం చేయించిన హెచ్ఎం**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో (ఓల్డ్) విద్యార్థినులు తాగే తాగునీటి ట్యాంకులో పురుగులు..దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. విద్యాసంవత్సరం ఆరంభం నుంచి విద్యార్థినులు ఈ కలుషిత నీటినే తాగుతుండటం గమనార్హం.. మంగళవారం ఆశ్రమపాఠశాలలో జరిగిన ఘటన మేరకు పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులు విద్యార్థినులు తాగుతున్న వాటర్ ట్యాంకులను పరిశీలించారు. నీటి ట్యాంకులో దోమలు స్వైర విహారం చేస్తుండటం అదే సమయంలో నీటి ట్యాంకులో జెర్రి, పురుగులు విలయతాండవం చేస్తుండటం చూసిన తల్లిదం డ్రులు ఆగ్రహంతో హెచ్ఎం పద్మావతిని నిలదీశారు. మా పిల్లలను ఏం చేద్దామనుకు ంటున్నారు.. పురుగులు, దోమలతో కూడిన నీటిని విద్యార్థినులకు అందిస్తూ ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారా... మీరేమో మినరల్ వాటర్ తాగుతూ మా పిల్లలకు కలుషిత నీటిని తాగిపిస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వందలాది మంది విద్యార్థులు నిత్యం ఈ నీటినే తాగుతున్నారని ఒక వైపు సీజనల్ వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ పిల్లలను తిప్పుతున్నామని హెచ్ఎంగా పిల్లలకు అందించే తాగునీటిపై ఇంత నిర్లక్ష్యమా అంటూ నిలదీశారు. పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఉందని అది మరమ్మత్తులకు గురైందని హెచ్ఎం పద్మావతి పేర్కొన్నారు. ఇదే విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని మరమ్మ తులు చేయిస్తామన్నారు. ఐతే మరమ్మత్తులు చేసేంత వరకు పిల్లలకు కలుషిత నీటినే తాగిపి స్తారా నమ్మకంతో మాపిల్లలను హాస్టల్లకు పంపిం చి చదివిస్తుంటే ఒకవైపు టీచర్ల వేధింపులు మరో వైపు కలుషిత నీరు ఈ విషయమై ఉన్న తాధికారులు వెంటనే స్పందించాలని లేని పక్షం లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చ రించారు. ఇదిలా ఉండగా కలుషిత నీటితో ఉన్న ట్యాంకులను వెనువెంటనే సిబ్బందితో నీటిని ఖాళీ చేయించి వెంటనే బ్లీచింగ్‌తో శుభ్రం చేయించడం కొసమెరుపు.

## అరెస్టు చేసిన మావోయిస్టులను పోలీసులు కోర్టుకు హాజరుపరచాలి


**-మావోయిస్టు నేత వెంకటేష్**



చర్ల, ప్రభాతవార్త : జేఎండబ్ల్యూపీ డివిజన్‌లోని ఏటూరునాగారం – మహదేవపురం దళంలోని నిరాయుధులైన ముగ్గురు సభ్యులైన జైసింగ్, రమేష్, సుక్కినిలను ఈ నెల 29న భద్రాద్రికొత్తగూడెం జిల్లా ర్ల మండలంలో పోలీసులు పట్టుకుని కన పడకుండా దాచిపెట్టి చిత్రహింసలకు గురిచేస్తూ వారిని ఎన్‌కౌంటర్ పే రుతో చంపే ప్రయత్నం చేస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయి స్టు) జేఎండబ్ల్యూపీ డివిజన్ కమిటీ సభ్యుడు వెంకటేష్ మంగళవారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. అరెస్టు చేసిన వారిని 24 గంటల్లో కో ర్టుకు హాజరు పరచాలని, వారికి ఎలాంటి హాని జరిగిన కాంగ్రెస్ ప్రభు త్వం,స్థానిక నాయకులే బాధ్యత వహించాలని,ఈ అరెస్టును ప్రజలు, ప్రజాస్వామికవాదులు వ్యతిరేకించాలని లేఖలో పేర్కొన్నారు.

## ఇల్లెందులో వెలసిన మావోయిస్టు పోస్టర్లు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పట్టణంలో మావోయిస్టు పోస్టర్ల కలకం నెలకొంది. జులై 28 నుంచి ఆగష్టు 3వ తేదీ వరకు అమరవీరుల సంసర్మరణ వారాన్ని పాటిం చాలని పోస్టర్లలో పేర్కొనడం జరిగింది. భారతావనిలో బ్రాహ్మణీయ మనువాద దోపిడి నిర్మాణ లక్ష్యంతో ప్రజలపై కొనసాగుతున్న విప్లవ ప్రతి ఘంతిక కగార్ ఆపరేషన్‌ను ప్రజా ఉద్యమాల ద్వారా ఓడిద్దాం అంటూ పోస్టర్లలో పేర్కొందం జరిగింది. మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ పేరుతో పోస్టర్లు వెలవడంపై పట్టణంలో తీవ్ర చర్చనీయంశంగా మారింది.

# బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**బిజేపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**



**కార్పొరేషన్, జులై 30, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరిట అనేక హామీలు అమలు చేస్తామని తన మానిఫెస్టోలో ప్రకటించారని ఓబిసి జిల్లా అధ్యక్షులు టేకుమట్ల వీరుగౌడ్ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి జక్కిలి రాజు యాదవ్ పాలొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. బిసిలకు తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, బిసి సబ్ ప్లాన్‌కి తగిన నిధులు మంజూరు చేయాలని, గొల్ల కురుమలకు రెండో దశ గొర్రెల పంపిణీ చేయాలని, మృత్స్యకారులకి గంగపుత్ర, మున్నూరుకాపు, గౌడ ముదిరాజ్, పద్మశాలి, చాకలి, మేదరి, బిసి కులానికి కేంద్ర ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం తక్షణమే అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి నాయకులు దొంతు జ్వాలా, బిజేపి రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఓబిసి ప్రధాన కార్యదర్శులు రేఖ సత్యనారాయణ, వేముల వెంకట్, రుద్రగానిమాధవ్, జంపాల రవి, గడ్డం వెంకటేశ్వర్లు, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి, ఖమ్మం ఆసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్, ధనియాకుల వెంకట నారాయణ, దార్ల శంకర్, మండల జిల్లా నాయకులు పాల్గొన్నారు.






## 54వ డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్

**కార్పొరేషన్,జులై 30, ప్రభాతవార్త:**



నగరంలో 54వ డివిజన్‌లో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పరిశీ లించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ ఈవో శ్వేతతో మాట్లాడుతూ రోజు మార్కెట్‌కు ఏ టైం నుంచి ఏ టైంకి ఓపెన్ చేసి ఉంచుతున్నారని, ఎంత మంది రైతులు మార్కెట్లో అమ్ముకుంటున్నారు, ఎంత మంది వర్కర్స్ ఈ మార్కెట్‌లో పనిచేస్తున్నారనేది పలు వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఖాళీగా ఉన్నటువంటి షాపులను ఎలా ఉపయోగించాలి అనేది సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని ఎలా ఉపయోగించుకోవాలో చర్చించి వాటిని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో ఏమైనా సమస్యలు ఉంటే అట్టి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఈవోకుచెప్పడం జరిగింది. అంతే డివిజన్‌లో పర్యటించి నీరు పోకుండా వెడల్పు తక్కువగా ఉన్నటువంటి కాలువలని చూసి వాటిని సాద్యమైనంత త్వరగా పరిష్కరించాలని కార్పొరేటర్ చెప్పడం జరిగింది.



## అసెంబ్లీ ప్రాంగణంలో గిరిజన మహిళా రైతు రుణ విముక్తురాలు

**లక్షన్నర చెక్కు అందుకున్న గణేశ్వరం రైతు**

**సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పంపిణీ**

**రఘునాథపాలెం, జులై 30, ప్రభాతవార్త** మారుమూల గిరిజన గ్రామం, హోసన్న కారు మహిళ రైతుకు అరుదైన అవకాశం దక్కింది. తాను పెద్దల సమక్షంలో లక్షన్నర రుణమాఫీ చెక్కు అందుకుంటానని ఊహించలేదు. సాక్షాత్తు ఆసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మలి విడత రుణమాఫీ చెక్కును తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమక్షంలో స్వీకరించిన ఆ మహిళ ఆనంద ఉత్స వాలకు అవధులు లేకుండాపోయింది. వ్యవసాయం దండక కాదు, పండుగని నిరూపించిన సీఎం రేవంత్‌రెడ్డి స్వస్థలతో తాను స్వీకరించిన చెక్కును ముగ్దులై ఆ మహిళ ముఖంలో ఆనంద ఉత్స వాలు వెల్లి విరిసాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామానికి చెందిన బాదావత్ శైలజ గిరిజన మహిళ తాను తీసుకున్న రుణం బాపతు మాఫీ కావడంతో హైదరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి నుంచి ఆమె చెక్కును స్వీకరించారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ మహిళను ఎంపిక చేయడం విశేషం.

## చలో ఢిల్లీకి సన్నద్ధమవుతున్న ఖమ్మం జిల్లా మాల మహానాడు నాయకులు

**మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం**



**కార్పొరేషన్,జులై 30,ప్రభాతవార్త** నగరంలో జిల్లా నుండి మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ,ఏబిసిడిల వర్గీకరణకు వ్యతిరేకిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మాలలు వేల సంఖ్యలో కదులుతున్నారని ఖమ్మం జిల్లా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాలలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలలో తీవ్ర నష్టం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన దళిత బందు కార్యక్రమంలో దళితులకు మూడెకరాల భూమి స్కీంలోని గానీ ఎస్సీ కార్పొరేషన్ లోన్ విషయంలో గాని తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా మాలలకు తగు న్యాయం జరిగే విధంగా మాలలు మేలుకోవాలని గుంతేటి వీరభద్రం పిలుపునిచ్చారు. 2024 సంవత్సరానికి ఎస్సీ కులాల జనాభా అధిక సంఖ్యలో పెరిగిందని విద్యారంగాలలో పై చదువులు చదవి నిరుద్యోగులుగా లక్షల సంఖ్యలో ఉన్నారన్నారు. తెలుగు రాష్ట్రాలో ఉన్నటువంటి ప్రభుత్వాలు రాష్ట్రస్థాయిలో ఏబిసిడిలవర్గీకరణ చేస్తామని మాదిగ సామాజిక వర్గాన్ని తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారన్నారు. షెడ్యూల్ కులాల వారికి కావాల్సింది రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని గుంతేటి పేర్కొన్నారు. ఈ హక్కుల కోసం షెడ్యూల్ కులాల వారు ప్రభుత్వ వ్యవస్థపైన ఎక్కడ ఉద్యమాలు చేస్తారోనని అధికారంలో ఉండబడినటువంటి ఆధిపత్య కుల నాయకులు విభజించి పాలించే విధానాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయాలను మా తోటి సహచరులు మిత్రులైన మాదిగ సోదరులు పాలక వర్గాల మోసాలను గమనించి ఐక్య ఉద్యమాల కోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, ఖమ్మం వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, మెట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ప్రచారాలు చేయడం విడ్డూరం

**-మళ్ళీ గులాబీ గూటికి వెళ్లడమంటే ఆత్మహత్య చేసుకోవడమే ..**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అసెంబ్లీ లాబీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి కూర్చొని టీ తాగిన ఫోటో వివిధ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ఎమ్మెల్యే డా.తెల్లం మళ్ళీ గులాబీ గూటికి చేరనున్నారని పలు ప్రచారాలు సైతం జోరందుకున్నాయి. విషయం తెలుసుకున్న డా.తెల్లం ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నైతిక విలువలు లేవని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయించుకుని పైశాచిక ఆనందం పొందుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ అసెంబ్లీ ఏమైనా బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంగా భావిస్తున్నారా ... సహచర ఎమ్మెల్యేలు పలకరించారు కదా అనే సదుద్దేశ్యంతో స్నేహపూర్వకంగా మాట్లాడితే బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు దొంగ చాటున తీసిన ఫోటోను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారాలు చేసుకోవడం కేటీఆర్ నైతిక విలువలకు నిదర్శనమని ధ్వజమెత్తారు. భద్రాచలం ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, భద్రాచలం అభివృద్దే అంతిమంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఇటువంటి వికృత చేష్టలు కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కూడా నామరూపాలు లేకుండా పోతుందని జోష్యం చెప్పారు.

## పోలీసుల అదుపులో ఛత్తీస్‌గఢ్ గిరిజనుడు..?

**-గిరిజనుడి ఇంట్లో తనిఖీలు.. ఇంట్లో తుపాకీ లభ్యం..?**

**గుండాల, ప్రభాతవార్త:**



దామరతోగు ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీసులు ఏజెన్సీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్న విషయం విధితమే..అనునిత్యం పోలీసుల కూంబింగ్‌లు, గ్రామాల్లో అనుమానితుల ఇళ్లను సోదాలు చేపడుతూ విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి దామరతోగు గ్రామంలో సోదాల్లో బాగంగా అదే గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు అనుమానాస్పదంగా తచ్చాడటంతో ఆ గిరిజనుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఇంట్లో తనిఖీలను చేపట్టగా కర్రలబడ్డి కింద భూమిలో దాచిపెట్టిన తుపాకీని తవ్విమరీ వెలికితీసినట్లు సమాచారం. విశ్వసనీయ సమారాచం మేరకు దామరతోగు గ్రామంలో గతంలో చత్తీస్‌ఘడ్ నుంచి గొత్తికోయలు వలస వచ్చి ఉంటున్న నేపథ్యంలో అప్పుడు పోలీసులు వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టారు. కానీ కొంత మంది అక్కడే ఉంటూ జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఓ గిరిజనడు అదే గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద పశువుల కాపరిగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో దామరతోగు ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సోమవారం పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆ గిరిజనుడి ఇంట్లో రాత్రి సోదాలు చేపట్టగా ఆ గిరిజనుడి ఇంటి ఆవరణలోగల బంది కింద భూమిలో దాచిపెట్టిన తుపాకీ దొరికినట్టు సమాచారం. దీంతో పోలీసులు ఆ గిరిజనుడిని, తుపాకీని స్వాదీనం చేసుకుని విచారణ చేపట్టినట్లుగా సమాచారం. ఈ నెల 25వ తేదీన జరిగిన ఎన్‌కౌంటర్‌లో భూపాలపల్లి జిల్లా ఘణ్‌పూర్ మండలం బుద్దారం గ్రామానిక చెందిన అశోక్ మృతి చెందడం. మరోవైపు జులై 28 నుంచి ఆగష్టు 3వ తేదీ వరకు మావోయిస్టు వారోత్స వాల నేపథ్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలను చేపడుతున్నాయి.




# పాలనను గాలికి వదిలేసి ప్రయాణం

**- బావుల్లో బ్లీచింగ్ చల్లే పరిస్థితిలేదు**

**- అన్ని పంచాయతీలు మున్సిపాలిటీల ముందు ధర్నాలు**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :*

రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 8నెలలు అవుతున్నా ప్రజాపాలన పేరుతో పాలనను గాలికి వదిలి ప్రయాణం చేస్తుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షాలు కురిసి వరదలు రావడంతో పాటు మంచినీళ్ల కలుషితమై ప్రజలు విషజ్వరాల భారినవడుతున్నారన్నారు. ఇప్పటివరకు గ్రామాల్లో, మున్సిపాలిటీ బస్తీల్లో ఏఒక్క బావిలో కూడా బ్లీచింగ్ చల్లే పరిస్థితి లేదన్నారు. అన్ని గ్రామాల్లో ఎక్కడిచెత్త అక్కడే పేరుకు పోయిందని, కనీసం చెత్తను తొలగించే ప్రయత్నం కూడా చేయడంలేదన్నారు. కలుషితనీరు తాగడంవలన ప్రజలు మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, డయేరియా వంటి



వ్యాధుల భారిన పడుతున్నారన్నారు. ప్రజల పక్షాన పోరాటానికి బీఆర్ఎస్‌పార్టీ సిద్ధమవుతుందని, అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ధర్నాలు నిర్వహించి సెక్రెటరీలకు, మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పార్టీ శ్రేణులు ధర్నాలు నిర్వహించి అధికారులకు మెమోరాండాలు అందించాలని ఆయన కోరారు. ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన తెలిపారు.

## గ్రంధాలయాన్ని ఉపయోగంలోకి తేవాలి

**- సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :*



మణుగూరు మండల కేంద్రంలోని ముత్యాలమ్మనగర్ ప్రభుత్వఐటీఐ ఆవరణంలో నిర్మించిన గ్రంధాలయాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలని సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నూతనంగా రూ. కోటి వ్యయంతో నిర్మించిన గ్రంధాలయం నిరుపయోగంగా ఉందన్నారు. విద్యార్థులకు, పోటీపరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నిరకాల పుస్తకాలు ఏర్పాటుచేసి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా గ్రంధాలయంపై దృష్టిసారించి అన్నిరకాల మెటీరియల్స్ ఏర్పాటుచేసి అందుబాటులోకి తేవాలని ఆయన కోరారు.

## ప్రచారపోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :*



కోల్‌బ్లాకుల వేలం నిలిపివేయాలని కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరశిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరక్షణ యాత్ర ప్రచారపోస్టర్‌ను మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, సత్రపల్లి సాంబశివరావు, ఈశ్వరరావు, నర్సయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చారిత్రాత్మకం

**కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాధం**

*పినపాక, జులై 30, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు రెండో విడతలో భాగంగా లక్షన్నర వరకు పంట రుణమాఫీ చేయడం పట్ల పినపాక కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాధం రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో మంగళవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రుణమాఫీ చేస్తామని చెప్పి మాయ మాటలతో రైతులను నట్టేట ముంచిన కేసీఆర్, కేటిఆర్, హరీష్‌రావు ఇపుడు ఏ మొహం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆగస్టు 15 లోగా పూర్తి రుణమాఫీ చేసి రైతులకు పంట రుణ విముక్తి కల్పిస్తుందన్నారు. త్వరలో రానున్న జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేస్తారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్క వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు బషీరుద్దీన్, దుగినేపల్లి గ్రామఅధ్యక్షులు పోకల కేశార్జున రావు, మండల మైనార్టీ అధ్యక్షులు మదార్ సాహెబ్ పాల్గొన్నారు.



## నర్సాపురంలో విద్యార్థులకు తిథిభోజనం కార్యక్రమం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించే తిధి భోజన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ పూజారి రత్నకుమారి సహకారంతో ఐకేపీ సభ్యులు వీ.కృష్ణవేణి, దుర్గారాణి, కే.వెంకటనర్సమ్మ, నాగరాజు, కే.భద్రమ్మ సౌజన్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహించారు. విద్యార్థులకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం అందించేందుకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. తిధి భోజనం కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు కృషి చేసిన సభ్యులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ యూనియన్ సభ్యులు ఎడ్ల నర్సయ్య మృతి

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త*



రియల్ ఎస్టేట్ యూనియన్ సభ్యులు ఎడ్ల నర్సయ్య(48) మంగళవారం గుండెపోటుతో ముస్తఫా నగర్‌లో మృతిచెందారు. నర్సయ్య మృతిపై డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కూరకుల నాగభూషణం సంతాపం తెలిపారు. రియల్ ఎస్టేట్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ... నర్సయ్య మృతి రియల్ ఎస్టేట్ రంగానికి తీరని లోటని అందరితో ఎంతో స్నేహ పూరితంగా మెలిగేవాడని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు తుపాకుల శ్రీను,కార్యదర్శి మదార్,ఈసీ మెంబర్ దర్మపూరి వెంకటనారాయణ,సభ్యులు ఉన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## పేద రైతుల కల సహకారం

**-ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్**

**-సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి**

*సారపాక ప్రభాతవార్త:*



ఎన్నికల సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ తన వాగ్దానాన్ని నిలబెట్టు కుందని బూర్గంపహాడ్ సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా దసలవారీగా రూ.లక్ష, రెండో విడత రూ.లక్షన్నర రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి ఆగస్టు 15లో మూడో విడత రూ.రెండు లక్షల రుణమాఫీ చేయనున్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతిగా, రైతు పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కృతనిచ్చేయంతో ఉన్నదని ఆయన తెలిపారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళా శక్తి పథకం ఉద్దేశం

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్




ఖమ్మం, జులై 30, ప్రభాతవార్త: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మహిళాశక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. మంగళవారం టేకులపల్లిలోని మహిళా ప్రాంగణంలో మహిళా



సమాఖ్యలకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సదస్సులో మహిళాశక్తి కార్యక్రమం, స్త్రీ,వైద్య,ఆరోగ్య సమస్యలు, స్త్రీ, శిశు సంక్షేమ కార్యక్రమాలు, జీవనోపాధులు బ్యాంక్ లింకేజ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పురోగతి తదితరుల అంశాలపట్ల మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలు పర్చాలన్నారు. మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుపర్చాలన్నారు. మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుపర్చాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమపైన అవగాహన, స్థైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారన్నారు. చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువులు మార్కెట్,ప్రజల డిమాండ్ మేరకు చేయడం ద్వారా విజయం సాధించవచ్చన్నారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలన్నారు. మహిళా సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషి చేసి అభివృద్ధి సాధించాలి.

మహిళా సంఘాలు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై అధికారులు ప్రోత్సహించాలన్నారు. చిన్నపిల్లలు, గర్భిణీస్త్రీలు, మహిళలకు సరైన విధంగా పౌష్టికాహారం అందించాలని, అలాగే గుడ్డు, ఐరన్ మాత్రలు అందేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వాతావరణ మార్పు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామ స్థాయి బృందాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగాఉండాలని, ప్రత్యేకించి త్రాగునీరు, శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత ఎప్పటికప్పుడు పాటించాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల మిగులు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. నిధుల కొరత లేదని, పూర్తయిన పనులకు వెంట వెంటనే చెల్లింపులు చేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డీఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి, డా.మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎల్డిఎం శ్రీనివాసరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడ్డి, అదనపు డీఆర్డీవో నూరోద్దీన్, మహిళా ప్రాంగణం అధికారిణి విజేత, గౌతమి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు టి.సుహాసిని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గండెపూడి మీదుగా సూర్యాపేట బస్సు నడుపాలి

మరిపెడ,జులై30,ప్రభాతవార్త: మండలంలోని గుండెపుడి గ్రామం మీదుగా మహబూబాబాద్-సూర్యాపేటకు ఆర్టీసీ బస్సును నడుపాలని మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సిపియం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ మహబూబాబాద్ టు సూర్యాపేట వయా గుండెపూడి, బుర్హాన్‌పురం గ్రామాల మీదుగా గతంలో ఆర్టీసీ బస్సు నడిపారని ఈ బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

# సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు సబ్‌జైలును ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి మంగళవారం సందర్శించారు. ముందుగా సబ్‌జైలుకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. సబ్‌జైలులో మౌళిక సదుపాయాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీలు వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరెంటెండ్ ఎస్.చంద్రశేఖర్, హెచ్ వార్డెన్ సీహెచ్ భుజరంగ రాజు, సిబ్బంది కె.శ్రీనివాస్, లీగల్ ఎయిడెడ్ న్యాయవాదులు కే.ఉమామహేశ్వర్‌రావు, కీర్తి కార్తీక్ పాల్గొన్నారు.

# పోస్టాపీస్ ఇన్సురెన్స్, బ్యాంకింగ్ సేవలపై అవగాహన




గుండాల, ప్రభాతవార్త: భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఇన్సు రెన్స్, బ్యాంకింగ్ సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఇల్లెందు ఐపీవో చిన్నయాకయ్య వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం గుండాల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పోస్టోఫీసులో లభిస్తున్న పీవోఎస్‌బి, ఎన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు తపాలా శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవోఎస్ నరసింహారావు, అబ్దుల్, విరస్వామి, ఉపసర్పంచ్ ఎం ఉపేందర్, బీపీఎం రవీందర్ పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఓల్డ్ ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయుడు రాందాస్‌ను వెంటనే విధుల నుంచి తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీడీఎస్‌యూ కార్యదర్శి కాంపాటి పృథ్వీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం వసతి గృహాలలో ఇటువంటి సంఘటనలు అనేకం పునరావృతం అవుతున్నాయని అన్నారు. అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్లే ఆదివాసీ గిరిజన విద్యార్థినులపై ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల విద్యపై ఇటువంటి ఘటనలు తీవ్ర ప్రభావం చూపుతాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నల్లబెల్లం..స్పటిక పట్టివేత



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కాకినాడ నుంచి కొత్తగూడెం మీదుగా టేకులపల్లి, ఇల్లెందు, మహబూబాబాద్‌కు నల్లబెల్లం, స్పటిక, నాటుసారాను సరఫరా చేస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఇల్లెందు ఆబ్కారీ సిఐ రాంప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టేకులపల్లి మండలం ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేపడుతున్న సమయంలో మహీంద్రా డీసీఎం వ్యాన్ నందు నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారన్నారు. వెంటనే వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా వాహనంలో నాటుసారాతయారీకి వినియోగించే 8 టన్నుల నల్లబెల్లం, 1.5క్వింటాళ్ల స్పటిక, 40 లీటర్ల నాటుసారా దొరికిందన్నారు. పట్టుబడ్డ వారిలో కాకినాడకు కర్ణంపూడికి చెందిన ఎలూరి వెంకటేశ్వర్లు, కడగరి గంగరాజు, కొత్తగూడెంకు చెందిన తర్రేల్ విక్కి, టేకులపల్లికి చెందిన జర్పుల బాబు ఉన్నారని వీరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. వాహనాన్ని సైతం సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

# డ్రైవర్ కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు సింగరేణి కన్వినియన్స్ డ్రైవర్ ఎస్డీ బాబ్జీ జేకే ఉపరితలగని డీసీఎం డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, భార్య ఉండగా వారికి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇఫ్టూ ఆధ్వర్యంలో డ్రైవర్లు గోపి, అలీ, ప్రేమ్ ఆధ్వర్యంలో యాజమానులను కలిసి రూ.50వేలను సమకూర్చారు. సమకూర్చిన నగదును మృతుడి ఇద్దరు కుమార్తెల పేరుమీద పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలి, ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న తెలిపారు. మృతుడి కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని సహాయం అందించిన డ్రైవర్లకు, యజమానులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలను తెలియజేశారు. భవిష్యత్తులో సైతం ఇటు వంటి సేవా కార్యక్రమాలలో ముందుండాలని కోరారు.

# మౌళిక వసతుల కోసం ఐటీసీకు వినతి

సారపాక ప్రభాతవార్త: ఐటీసీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో చెంగల్ రావుని మంగళవారం పలువురు కలిసి తాళ్ల గొమ్మూరు పంచాయతీలో ఉన్న రోడ్స్, డ్రైనేజీ వ్యవస్థ గురించి, రోడ్స్ బాగా డ్యామేజ్ అయ్యాయని వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ గురించి కొత్తగా ఇంకా కొన్ని డ్రైనేజీలు పంచాయతీలో ఒక హెల్త్ సెంటర్ ఉంటే బాగుంటుందని, ఫంక్షన్ హాల్‌లో వైరింగ్ బాగు చేయవలసిందిగా అవినతిపత్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేప పార్టీ గోవింద్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి నారాయణ, లేడా సాంబశివరావు, తేజావత్ రాము, బాధవత్ బద్రు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న రమేష్ బాబుకు ఘనంగా వీడ్కోలు





దమ్మపేట,ఏజెన్సీ, ,ప్రభాతవార్త ;

గత 17 సంవత్సరాలుగా దమ్మపేట మండలంలో పశువైద్యధికారిగా సేవలు అందించిన మన్యం రమేష్ బాబు సాదారణ బదిలీల్లో బాగంగా నేడు ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వనం వారి కృష్ణాపురనికి బదిలిఅయ్యారు. ఈ సందర్బంగా దమ్మపేట రైతు వేదికలో పశువైద్యాధికారి స్వప్న అధ్వర్యంలో ఘనంగా విడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు, అశ్వరావుపేట పశువైద్య శాఖ ఎడి ప్రదిప్ కుమార్‌లు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే మండలంలో 17 సంవత్సరాలు పశువైద్యునిగా రైతులకు సేవ చేయటం అదృష్టమని వైద్య రంగంలోనే కాకుండా ఆయన ప్రజలకు ఎన్నోరకలుగా సేవలు అందించారని కొనియడారు. వక్తలు మాట్లాడుతూ ఆయన పశువులకు వైద్యం అందిచటమే కాకుండా ప్రజలతో మామేకమై ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేవారని ఆయన బదిలి అయ్యరన్న విషయం చాలా మంది రైతులకు భాదకలిగించిందని మంచి మనస్సున్న ఆయన ఎక్కడ ఉన్న సంతోషకరమైన జీవితం గడపాలని కొరారు. అలాగే దమ్మపేట ప్రెస్‌క్లబ్ తరపున చామర్తి సాయి ప్రసాద్ మాట్లాడుతూ మన్యం రమేష్ బాబు కరోన సమయంలో చేసిన సేవాలను కొనియడారు. వారు చేసిన ప్రతి మంచికి మీడియా సహకారం అందించిందని ఆయనల కష్టపడి పనిచేసే వ్యక్తి దమ్మపేట పశువైద్య ఆధికారిగా రావాలని కొరారు. మంచి చేసే ఏ ఆధికారికైన మీము సహకరిస్తామన్నారు. ఆయన మీడియా మిత్రులకు అందించిన సహయ సహకారాలు మరువలేనివని అన్నారు. బదిలి ఆధికారి మన్యం రమేష్ బాబు మాట్లాడుతూ దమ్మపేట మండలంలో 17 సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలిపై వెళుతన్నానని, గడిచిన కాలంలో మీతో పెన వేసుకున్న అనుబంధం నేను ఎన్నటికి మరిచిపోనన్నారు. మీ అందరిని విడిచి వెళ్తుండడం చాలా బాధగా ఉన్నప్పటికి ఉద్యోగులకు విధుల నిర్వహణలో బదిలిలు సహజం మని విధి నిర్వహణలో నాకు సహకరించిన నాపై ఆధికారులకు నాతోటి ఉద్యోగులకు, సైతంగానికి గ్రామస్తులకు, మిత్రులందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం, రైతులు, పశు వైద్య సిబ్బంది, మీడియా మిత్రులు, ముఖ్య అతిధులు, మిత్రులు రమేష్ బాబు దంపతులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోసైటి ఛైర్మన్ ఎల్లిన రాఘవరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, కె. వి. సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, సినియర్ పాత్రికెయులు అడపాలచ్యయ్యదొర, సికె. నాగర్జున, దమ్మపేట ప్రెస్‌క్లబ్ ఛైర్మన్ చిక్కల శ్రీను, శ్రీధర్, ఈశ్వర్, మల్లయ్య, పగడాల రాంబాబు, ఎస్‌కె సైదా, అంకత ఉమ మహేశ్వరావు, విశ్రాంత ఉద్యోగి సదాశివరావు, నల్లగుల్ల సత్యనారాయణ, డిపి, మోహన్, సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు తిధిభోజనం



అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సముదాయంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం తిధిభోజనం పంపిణీ చేశారు. జెవిఆర్ వెజిటబుల్స్, కేశవ ఫెర్టిలైజర్స్ వారి సహకారంతో విద్యార్థులకు మద్యాహ్నభోజనం మెనూతో పాటు అదనంగా కూరలు, స్వీటు, అరటిపండుతో భోజనాన్ని వడ్డించారు. గత వారం రోజులుగా అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ్ ముగింపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని జరిపారు. కాంప్లెక్స్ హెచ ఎం హరిత మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న పిఎం పోషణలో భాగంగా అదనపు పోషక విలువలను అందించుటకు ఈ తిధి భోజనాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

## గిరిజన విద్యార్ధి మృతికి నష్టపరిహారం అందించాలి

దమ్మపేట రూరల్ ,జూలై 30 ప్రభాతవార్త :



ఆర్లపెంటలో జరిగిన గిరిజన విద్యార్ధి మృతి పట్ల ప్రభుత్వం పూర్తిగా భాద్యత వహించి గిరిజన భాదితులను నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, జిల్లా సమితి సభ్యులు యూసుఫ్, మండల కార్యదర్శి సుంకుపాక ధర్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో మంగళవారం జరిగిన దుర్ఘటన చాలా భాధాకరమన్నారు. రెండవ తరగతి చదువుచున్న తోలెం వరుణ్ ఆరేళ్ళ వయస్సులోనే కన్నుమూయడం ఆ కుటుంభానికి తీరని లోటని, ఇందుకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భాదిత కుటుంబసభ్యులకు 10లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.

## సామర్థ్యాలు వెలికి తీసేందుకే శిక్షణలు



అశ్వారావుపేట టౌన్, జూలై 30 ప్రభాతవార్త:

విద్యార్థులలో దాగిన సామర్థ్యాలను వెలికి తీసేందుకే శిక్షణలు దోహదం చేస్తాయని ఎంఇఓ కీసరి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న నాస్ శిక్షణలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ త్వరలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలపై జాతీయ స్థాయి సర్వే నిర్వహించనున్నదని ఈ సర్వేకోసం విద్యార్థులను సంసిద్ధులను చేయాలని అన్నారు. ఇందుకోసం చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా ఆర్‌పిలు అందించిన సలహాలను పాటిస్తూ పాఠశాలలో విద్యార్థులకు సరైన బోధన అందించాలని అన్నారు.

## మాటిచ్చాం.. నిలబెట్టుకున్నాం: ఎమ్మెల్యే జారె



దమ్మపేట, జూలై 30 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతీ రైతుకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు జారె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం చేసి ఒక లక్ష రుణమాఫీ చేసి రైతుల కళ్ళల్లో ఆనందం చూశామని అలాగే రాష్ట్రం మొత్తం రూ. 1.50లక్షలు బాకీ ఉన్న రైతులకు కూడా మాటిచ్చిన మేరకు రుణమాఫీ చేస్తుందని అన్నారు. రైతుని రాజుని చేయ్యాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు తెలిపారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## అక్రమ రవాణా దారులపట్ల అప్రమత్తంగా ఉండాలి



దమ్మపేట, జూలై 30 ప్రభాతవార్త:

అక్రమ రవాణా చేసేవారి పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గున్నేపల్లి పాఠశాలలో అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి వివిద రూపాలలో పెరుగుతూ పోతుందని అన్నారు. సామాజిక మాద్యమాల్లో మన వ్యక్తిగత వివరాలు పెడుతూ అక్రమ రవాణా దారులకు మనం అవకాశం ఇస్తున్నామని అన్నారు. పిల్లలు సత్‌ప్రవర్తనతో మెలిగి మంచి నడవడికతో పెరగాలన్నారు. ఏదైనా సమస్య వస్తే 100 నెంబర్‌కు లేదా 1098కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐడి సంస్థ సభ్యులు ఎన్ మోహన్, హెచ ఎం, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల ప్రాముఖ్యతపై సదస్సు




అశ్వారావుపేట రూరల్, జూలై 30 ప్రభాతవార్త:

వ్యవసాయ సాగులో జీవన ఎరువుల ప్రాముఖ్యతపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో మండల పామాయిల్ రైతులు పాల్గొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా తునికిలో తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో, భారతీయ పామాయిల్ పరిశోధన సంస్థ సాంకేతిక సహకారంతో జరిగిన కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శంభాజి దత్తాత్రేయ మల్కర్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. సేంద్రీయ సాగులో పంట ఎదైనా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఉద్యాన పంటల్లో ఎరువుల ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని మన పూర్వికులు ఈ ఎరువులు వాడి సాగు చేసేవారని గుర్తు చేశారు. మారుతున్న జీవన వైవిద్యం అనుగుణంగా రైతులు తమ వ్యవసాయ సాగు పద్దతులను అవలంభించాని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కృష్ణ, సైంటిస్ట్‌లు శ్రీకాంత్, రవి, భారతి, రైతులు మహేశ్వరెడ్డి, పుల్లయ్య, రాంబాబు, జగన్నాధం, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి వెండి గధ బహుకరణ

దమ్మపేట, జూలై 30 ప్రభాతవార్త:



మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో గల ఆంజనేయ స్వామివారికి మంగళవారం భక్తులు వెండి గధను బహుకరించారు. దమ్మపేటకు చెందిన చీమకుర్తి శివకుమార్-ప్రతిభ దంపతులు మరియు కుమార్తె జాస్వితలు స్వామివారి కోసం తయారు చేసిన గధను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థాన కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవస్థ అవస్థల పాలవుతున్న వేళ

పర్యవేక్షణలోపించిన పల్లె దవాఖాన
వైద్యం అందరక కమలాపురం గ్రామస్తుల ఇక్కట్లు

**కారేపలి, జూలై 30, (ప్రభాతవార్త) :**





పల్లె దవాఖానాలలో సేవలు మరింత మెరుగుపడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తుంటే సంబంధిత వైద్య సిబ్బంది విధుల నిర్మాణంలో చూపిస్తున్న అలసత్వం నేడు గ్రామస్తుల పాలిట శాపంగా మారింది. గ్రామాలకు వైద్యం అందుబాటులో ఉండాలనే సంకల్పంతో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పల్లె దవాఖాన ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం రోగులకు వైద్యులు అందుబాటులో లేని దుస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని కొత్త కమలాపురం పల్లె దవాఖాన మంగళవారం ఉదయం వైద్యులు లేక పల్లె దవాఖానాకు తాళం వేసి ఉండడంతో వైద్యం కోసం వస్తున్న గ్రామస్తులు తిరిగి వెళ్ళిపోతున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో గ్రామాలలో డెంగ్యూ జ్వరాలతో ప్రజలు సతమతమవుతున్న క్రమంలో సర్కార్ దవాఖానాలకు తాళం వేయ్యడం పై జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ఎంపీల వద్దకు వెలితే భయంతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని, ఇళ్ళలోనే జ్వరాలతో ఉంటున్నామని, స్థానికులు వాపోతున్నారు. పల్లె దవాఖానాలో డా॥ లీవ్ పెట్టడంతో ఏఎన్ఎం మీటింగ్కి వెళ్ళినప్పటికి ప్రత్యామ్నాయంగా సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జ్వరాలతో వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ వెళ్ళాల్సిన దుస్థితి నెలకొందని, ఇదే తరుణంలో గ్రామంలో ప్రజలకు జరగరాని ప్రమాదం జరిగితే వైద్యుల బాధ్యత వహించాలని, స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా పల్లె దవాఖానాలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని స్థానికులు డీఎంహెచ్వోను వేడుకుంటున్నారు. ఈ విషయమై కారేపల్లి పీహెచ్సీ డా॥ సురేష్ వివరణ కోరగా.... పల్లె దవాఖాన డాక్టర్ లీవ్లో ఉన్నారని, ఏఎన్ఎం ఒకరు బదిలీపై వెళ్ళగా మరొకరు మీటింగ్కు వచ్చారని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించామంటే అక్రమ అరెస్టులా

**కారేపల్లి, జూలై 30, (ప్రభాతవార్త) :**



తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆశా గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు హైదరాబాదు వెలుతున్న ఆశా వర్కర్స్ గ్రామ పంచాయితీ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సీఐటీయు సింగరేణి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఆశాలు గ్రామ పంచాయితీ కార్మికులను కారేపల్లి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడంతో స్టేషన్లోనే ఆందోళన చేపట్టారు. అనంతరం సీఐటీయు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర మాట్లాడుతూ... గత 10నెలలుగా గ్రామ పంచాయితీ కార్మికులకు జీతాలు లేవన్నారు. గత సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు జరపలేదని, వీటితో పాటుగా గ్రామ పంచాయితీ కార్మికులు అడుగుతున్న పర్మినెంట్ చేయలేదన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయలేదని, కనీస వేతనం అమలు చేయలేదని వీటన్నింటి సమస్యల పరిష్కారం ఈ బడ్జెట్ సమావేశాల్లో చూపాలని కోరుతూ... వెలుతున్న గ్రామ పంచాయితీ కార్మికులను అర్ధరాత్రి అరెస్టు చేయడం దుర్మార్గమని తెలిపారు. ఇది ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. ఆశా వర్కర్లు ఎన్నికలకు ముందు సమ్మె చేశారని ఈ సమ్మె సందర్భంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వీటితో పాటుగా సమ్మె టెంట్లకు వద్దకు వచ్చి కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయారన్నారు. ఆశా వర్కర్స్ ని వదిలించుకునే విధంగా 10వ తరగతి పాస్, ఎగ్జామ్ రూపంలో గత 25,30సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశాలను ఒక్క కలం పోటుతో తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. ఆశా వర్కర్స్ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, నినాదాలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా సమస్యలు పరిష్కరించవల్సిన ప్రభుత్వం మహిళలు అని చూడకుండా పోలీసుల చేత ఫోన్లతో బెదిరించడం ఇంటికెళ్ళి భయపెట్టడం వంటివి చేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్కి వ్యతిరేకమని ప్రజా పాలనా అని చెప్పుకుంటున్న రేవంత్రెడ్డి కార్మికుల పట్ల స్కీమ్ వర్కర్ల పట్ల వ్యవహరిస్తున్న తీరు అప్రజా స్వామికమని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల పట్ల ఇలానే వ్యవహారిస్తే గత ప్రభుత్వం ఎదుర్కొన్న ప్రజా వ్యతిరేకతనే ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ బడ్జెట్ సమావేశాల్లో కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో కార్మికులు పోరాటాలను ఉదృతం చేస్తారని హెచ్చరించారు. ఈ ఆందోళనలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఎల్లబోయిన రాధా, మండల అధ్యక్ష కార్యదర్శులు జంగా కళ్యాణి, వాంకుడోత్ కమల, సుజాత, మేదరి కుమారి, బుచ్చమ్మ, కృష్ణమ్మ, సావిత్రి, దేవి, గంలి, గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే హుస్సెన్ ఎస్ నాగేశ్వరరావు, బోల కొమరయ్య, గౌతం, బాలోయిన వెంకన్న, గుగులోతు శ్రీను, ఆదార్ల శ్రీను, ఉమా, నాగరాజు, హరియ, హమ్మంద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల జీపీ మెట్స్ కమిటీ ఎన్నిక



**కారేపలి, జూలై 30, (ప్రభాతవార్త) :**

కారేపల్లి మండలంలోని 41 గ్రామ పంచాయితీలలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీల మెట్స్ కమిటీని మంగళవారం కారేపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎన్నుకున్నారు. మండల మేట్స్ అధ్యక్షుడిగా భూక్యా లక్ష్మణ్ (మాణిక్యారం), ఉపాధ్యక్షులుగా గుగులోత్ ప్రసాద్ (పాతకమలాపురం), కార్యదర్శిగా పొదెం నాగేశ్వరరావు (రావోజీ తండా), కో ఆర్డినేటర్లుగా దండు ప్రవీణ్ (అప్పాయిగూడెం), ఇస్లావత్ హతిరాం (ఉసిరికాయలపల్లి) సహాయ కార్యదర్శులుగా గుగులోత్ దేవేందర్ (జేతాంతండ), గుగులోత్ రాజేష్ (భజ్యాతండా), భూక్యా నందు (దుబ్బతండా), గుగులోత్ ప్రసాద్ (గుంపెళ్ళగూడెం), కాంపాటి రవి (కారేపల్లి)లను ఏకగ్రావంగా ఎన్నుకున్నారు.

## వేతనాలకు ఇన్చార్జ్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



**కారేపల్లి, జూలై 30, (ప్రభాతవార్త) :**

మండలంలోని 41 గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న మేట్స్కు 2సంవత్సరాల వేతనం త్వరగా అందేలా చూడాలని మేట్స్ ఇన్చార్జ్ ఎంపీడీవో ఎం రమేష్కు వినతిపత్రం అందజేశారు. మేట్స్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు భూక్యా లక్ష్మణ్, గుగులోత్ ప్రసాద్, పొదెం నాగేశ్వరరావులు మాట్లాడుతూ.... తాము గత 3 సంవత్సరాలుగా వాగులు, వంకలు, కొండలు, గుట్టల వెంట ఎంతో కష్టమైనా సరే ఉపాధి హామీ కూలీలతో పనులు చేయిస్తూ హాజరు వేసుకుంటున్నామని అన్నారు. అయితే గత 2సంవత్సరాలుగా తమకు వేతనాలు లేక ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతూ... కుటుంబాలు గడపడం చాలా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమ బాధలను అర్థం చేసుకొని, ఇప్పటికైనా స్పందించి తమకు 2సంవత్సరాల వేతనం చెల్లించి ఆదుకోవాలని ఇన్చార్జ్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## సింగరేణి పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్



**కారేపల్లి, జూలై 30,, (ప్రభాతవార్త) :**

పంచాయితీ కార్మికులు మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్కులో తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్ళకుండా కారేపల్లిలో కార్మికులను పోలీసులు ఆహా ఆడ పేరు చూడు ముందస్తు అరెస్ట్ చేశారు. మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రధాన డిమాండ్లతో పంచాయితీ కార్మికులు నిరసన తెలుపుతున్నారు. ఈ సదర్భంగా ధర్నాలో పాల్గొనడానికి కారేపల్లి మండలానికి చెందిన పలువురు పంచాయితీ కార్మికులు హైదరాబాద్ బయలుదేరుతున్నా కార్మికులని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. యూనియన్ నేతలు మాట్లాడుతూ.... పంచాయితీ కార్మికులను హైదరాబాద్ ధర్నాకు వెళ్ళకుండా రాత్రి పోలీసు వారు మన గ్రామ పంచాయితీ కార్మికులను అరెస్టు చేసినట్లు తెలిపారు. సింగరేణి మండలంలో ఉన్న గ్రామ పంచాయితీ కార్మికులందరూ ఆయా గ్రామ పంచాయితీలలో ఎవరు డ్యూటీలు చేయకూడదన్నారు. అరెస్ట్ అయిన వారిలో హుస్సెన్, శ్రీను, గౌతమ్, లచ్చయ్య, వెంకటేశ్వర్లు, కొమర్య తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి మెలుకువలు అలవర్చుకోవాలి...



**కారేపల్లి, జూలై 30, (ప్రభాతవార్త) :**

విద్యార్థులు తమ జ్ఞాపక శక్తిని పెంపొందించే క్రమంలో తగు మెలకువలను అలవర్చుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెమోటిక్స్ జ్ఞాపక శక్తి మెళకువలపై విద్యార్థులకు మంగళవారం జ్ఞాపకశక్తి పెంచుకోవటానికి శిక్షణా తరగతులు ప్రారంభమైయ్యాయి. ప్రధానాచార్యులు ఎం సింహాచలం సూచనల మేరకు కళాశాల అధ్యాపక బృందం ఒక ప్రణాళికను రూపొందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ... మానవుని మెదడు వేల పేజీల సమాచారాన్ని గుర్తుంచుకోగలదని అన్నారు. విద్యార్థులు సరైన పద్ధతులు అవలంబించాలని చెప్పారు. మానవుడు ఎంత నేర్చుకుంటే అంత ప్రదేశం కొత్త విషయాలను నేర్చుకోవటానికి సిద్ధమవుతుంది. అందుకు కొన్ని నిదర్శనాలను చూపారు. అధ్యాపకులు వేణు మాట్లాడుతూ.... ఆహారం, న్యాయామం, అవి శిక్షణ కూడా జ్ఞాతక శక్తి పెరుగుదలకు తోడ్పడుతాయి. అది కొన్ని మెదడుకు వ్యాయామాలు ఎలా ఉంటాయో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూ రాజీలేని పోరాటాలు

## - బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీజ్ చేయండి

*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*



52 సంవత్సరాల సుదీర్ఘ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రులతో మాట్లాడి వందల సంఖ్యలో జీవోలు, మెరుగైన పీఆర్‌సీలు ఇప్పించిన ఘనత పీఆర్‌టియూకే దక్కుతుందని ఖమ్మం జిల్లా పీఆర్‌టియు అధ్యక్షుడు యలమతి వెంకటేశ్వర్లు (వైవి) కొనియాడారు. మంగళవారం మండలంలోని పీఆర్‌టియూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా తల్లాడ, అన్నారుగూడెం, బిల్లుపాడు, నూతనకల్లు, మిట్టపల్లి, పినపాక పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ రఫిక్‌పాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యలమతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పిఆర్‌టియూ రాజీలేని పోరాటాలు చేస్తుందని, సమస్య ఎక్కడుంటే అక్కడ పీఆర్‌టియూ ఉంటుందని, పీఆర్‌టియూ ఉపాధ్యాయ సంఘం చేసిందే చెబుతుందని, నాయకుల్లాగా ఉచిత వాగ్దానాలు చేయదని స్పష్టం చేశారు. పిఎస్‌హెచ్‌ఎం 5 వేల పోస్టులను సత్వరమే భర్తీ చేయాలని, పీఆర్‌సి 50 శాతం ఫిట్‌మెంట్‌తో ప్రకటించాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీజ్ చేయాలని యలమతి కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల అధ్యక్షుడు వెలిశెట్టి నరసింహారావు, తల్లాడ మండల పీఆర్‌టియు ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా బాధ్యులు దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వరరావు, నున్నా శ్రీను, పోలూరి వెంకటేశ్వరరావు, అద్దంకి గోపాలకృష్ణ, పులి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శుభకార్యాలు, విహారయాత్రలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సులు

## ఖమ్మం రూట్లో మూడు డీలక్స్ బస్సులు ప్రారంభం

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*



వివాహాది శుభకార్యములకు, పిక్నిక్‌లకు, విహారయాత్రలకు, మరి ఏ ఇతర అవసరాలకైనా అద్దె ప్రాతిపదికన ఆర్టిసి బస్సులు ఇవ్వనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం కల్లూరు బస్టాండ్‌ను సందర్శించిన అనంతరం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా ఖమ్మం రోడ్డులో మూడు డీలక్స్ బస్సులను అదనంగా నడుపుతున్నట్లు ఆమె తెలిపారు. డీలక్స్ బస్సులలో ప్రయాణించే మహిళా ప్రయాణీకులకు గిఫ్ట్ బాక్సులు ఏర్పాటు చేశామని, మహిళా ప్రయాణీకులకు తమ ప్రయాణం పూర్తైన తరువాత టికెట్టు వెనుక ఫోన్ నెంబర్ రాసి బాక్సులో వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా తీసి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో సత్తుపల్లి, వియం. బంజర, అశ్వారావుపేట బస్టాండ్‌లలో ఖాళీగా ఉన్న షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆగస్టు 7తో టెండర్ల ప్రక్రియ ముగుస్తుందని, ఆశక్తి కలిగిన వారు టెండర్లలో పాల్గొనవచ్చన్నారు. శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులను సైతం అద్దె ప్రాతిపదికన అందించనున్నట్లు కావాల్సినవారు ముందుగా బుక్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆగస్టు 1వ తేదీన కల్లూరు బస్టాండ్‌లో జరుగు వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే ప్రదేశాన్ని కల్లూరు గ్రామ పంచాయితీ ఈఓ నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ప్రయాణీకులు, ప్రజలు గమనించి ఆర్టిసిని ఆదరించాలని సుఖవంతమైన, సురక్షిత ప్రయాణానికి ఆర్టిసి బస్సులలో ప్రయాణించాలని ఆమె ఈ సందర్భంగా ప్రయాణీకులకు సూచించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



*పెనుబల్లి, జులై 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన పెనుబల్లికి చెందిన శ్రీ విజయలక్ష్మి ఫ్యాన్సీ అండ్ జనరల్ స్టోర్స్, శ్రీ విజయలక్ష్మి మొబైల్స్ నిర్వాహకులు కీ.శే. మిట్టపల్లి వెంకట రామారావు జ్ఞాపకార్థం వారి కుమారులు మిట్టపల్లి నరేంద్రకుమార్ అండ్ బ్రదర్స్ మంగళవారం మండల పరిధిలోని ఎంపియుపిఎస్ అడవి గంగదేవిపాడు, ఎంపిపిఎస్ తాళ్లపెంట, ఎంపిపిఎస్ కొమ్ముగూడెం, ఎంపియూపిఎస్ పెరుమాళ్ళకుంట, ఎంపిపిఎస్ బ్రహ్మాలకుంట, ఎంపిపిఎస్ కర్రాలపాడు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు సుమారు రూ. 10 వేలు విలువచేసే నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నరేంద్రకుమార్, వేముల సురేష్, అనుమోలు సాంబశివరావు, కాటేపల్లి నాగ ప్రసాద్, వందనపు నాగేశ్వరరావు, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రూ. 2 లక్షల వరకు ఋణమాఫీ చేస్తాననే వాగ్దానంలో భాగంగా మంగళవారం తల్లాడ మండల కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు రింగ్ రోడ్డు సెంటర్లో పాలాభిషేకం కార్యక్రమం చేయగా ఋణమాఫీ వచ్చిన వారు సంతోషంగా ఉండగా రాని వారు బిక్కమొఖంతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట అంటే శాసనం అని రేవంత్‌రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, కటికి కిరణ్, తాళ్ళ జోసెఫ్, ధర్మసోత్ దశరథ్ నాయక్, కొత్త వెంకటగిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, రేగళ్ళ రామారావు, ఎర్రి కృష్ణమూర్తి, రేగళ్ళ రామారావు, మంగాపురం చింటు, కేతేపల్లి భాస్కరరావు, మూకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

*కల్లూరు, జులై 30, ప్రభాతవార్త*

జేఎస్ఆర్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని కల్లూరు ఏసిపి రఘు కొనియాడారు. మంగళవారం కల్లూరు గ్రామ పంచాయితీలో జేఎస్ఆర్ ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరుపేదలకు పంపిణీ, గ్రామ పంచాయితీ కార్మికులకు, కల్లూరు పంచాయితీ పరిధిలోని మహిళలకు, వృద్దులకు ఏసిపి రఘు సమక్షంలో ఉచిత బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై షాకీర్, కాకర్ల రంగారావు, కల్లూరు ఈఓ నాగేశ్వరరావు, బానోతు చిట్టిబాబు, పోటు శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు, ఖమ్మంపాటిరమేష్ పాల్గొన్నారు.

# ఆగస్టు 4న స్వరమాలిక సినీ గీతాంజలి



*ఖమ్మం కల్చరల్, జులై 30, ప్రభాతవార్త:*

స్వరమాలిక కల్చరల్ అసోసియేషన్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహం కోసం సుస్వర సినీ గీతాంజలి అనే మెగా మ్యూజికల్ ఈవెంట్‌ను ఆగస్టు 4న స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రం ఆడిటోరియంలో నిర్వహిస్తున్నామని సంస్థ అధ్యక్షులు మన్నేపల్లి మల్లిఖార్జున్ తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రిక కరపత్రాలనుఇంద్రనోమిక రికార్డింగ్ స్టూడియోలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు హాజరవుతున్నారు డాక్టర్ భూమేష్, డాక్టర్ మహేంద్రకుమార్, శ్రీఅనాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, రవిసీడ్స్ మన్నేపల్లి రవి, హరి స్వీట్స్ హరి ఇతర జిల్లా ప్రముఖులు కళాభిమానులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌కు అధిక సంఖ్యలో స్నేహితులు, కళాభిమానులు, కళాకారులు, సంగీత ప్రియులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వరమాలిక ఖమ్మం అధ్యక్షులు మన్నేపల్లి మల్లిఖార్జున్, కార్యదర్శి ఇంద్రనోమిక సంగీత నాట్యాలయం అధినేత ఎస్‌వి రమణ, కార్యక్రమ ఆర్గనైజర్ పివి నటరాజ్, గాయకులు స్వర్ణశ్రీ, శ్రీదేవి, మోహనకృష్ణ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల సమస్యలను తీర్చేందుకు కృషిచేస్తా

*మరిపెడ,జూలై30,ప్రభాతవార్త*

దీర్ఘకాలికంగా ఫొటోగ్రాఫర్ల సమస్యలను తీర్చేందుకు కృషిచేస్తానని తెలంగాణ ఫొటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దిన్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఆర్థిక స్థితిగతులపై కులంకషంగా చర్చించి సమిష్టిగా వెళ్దాం అన్నారు. సంఘం అభివృద్ధి కోసం కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు చేయాలన్నారు. ఈ మద్యకాలంలో ఫొటోగ్రాఫర్స్ తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురికావడం బాధాకరం అన్నారు.

# తూము రంగమ్మకు నాయకుల నివాళులు



*తల్లాడ, జులై 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తూము రంగమ్మ కుటుంబాన్నిమంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు సొసైటి చైర్మన్ తూము వీరభద్రరావు, తూము శ్రీనివాసరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారావు, యూత్ కాంగ్రెస్‌అధ్యక్షులు కిరణ్‌కుమార్, దుక్కిదేవర కృష్ణయ్య తదితరులున్నారు.

# మహా సిమెంట్ నాణ్యతపై తాపీమేస్త్రులకు అవగాహన



*పెనుబల్లి, జులై 30, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన పెనుబల్లిలో మై హోమ్ గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో మహా సిమెంట్ నాణ్యతపై తాపీమేస్త్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు వెంకటేశ్వరరావు, నరేంద్ర, సురేష్ తదితరులు మాట్లాడుతూ ఇల్లు నిర్మించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మహా సిమెంట్ నాణ్యత గురించి, మహా సిమెంట్ కంపెనీ తరఫు నుండి వివిధ రకాల పరీక్షలు కాంక్రీటు, వాటర్ టెస్టింగ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల తాపీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం




*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేట్ డెవలప్మెంట్ సంస్థ మానవ అక్రమాలకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికలను కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణానియంత్రణపై అవగాహన పెంచేందుకు బాధితుల హక్కులను ప్రోత్సహించేందుకు రక్షించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ శాఖ 100, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ 1098, 122 వంటి నెంబర్లకు ఫోన్ చేసి తక్షణమే సహాయం పొందవచ్చున్నారు. కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ఏఐడి) సంస్థ వారు ఉమెన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హెచ్ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు, ఏఐడీ కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ జర్పుల రవీందర్, రవిచంద్ర, పోలీసు శాఖకు చెందిన ఆదినారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు




*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ, పదోన్నతిపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు
సమావేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి.జ్యోతి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మండల నోడల్ ఆఫీసర్ బి.నాగేశ్వరరావు ప్రసంగించారు. వారి సేవలను ప్రశంసించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని కాంప్లెక్స్ ప్రధానో ఉపాధ్యాయులు జ్యోతి కోరారు. బదిలీపై వెళ్ళిన మక్బుల్, జయ, విజయ్‌కుమార్, రాధా, బి.మోహన్, రవికుమార్, కేటీ కృష్ణారావులను సన్మానించారు. కాంప్లెక్స్ పరిధిలోకి నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు మురళీధర్‌రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, వేణు, దుర్గమ్మలను కూడా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల పీఆర్టీయు ప్రధాన కార్యదర్శి పి.రాములు, ఉపాధ్యక్షుడు ఎం.మురళీధర్‌రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, టి.వెంకన్న, జయ, సునీత, యుటీఎఫ్ మండల అధ్యక్షులు నర్సింహారావు, ఎం.రమేష్ పాల్గొన్నారు.

## కామేపల్లి రైతు వేదికలో సంబరాలు



*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
కామేపల్లి రైతు వేదికలో రైతులు, ప్రజా ప్రతినిధులు మంగళవారం సంబరాలను కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. 2వ విడతలో రూ.లక్షన్నర రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం జమ చేసినందుకు ఆనందోత్సహంతో సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఇవో బి.శ్రీకన్య, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, మాలోత్ రామ్‌చందర్ నాయక్, అజ్మీరా అర్జున్, మాజీ ఉప సర్పంచ్ భూక్యా సునీతశ్రీరామ్, బానోత్ బాబు, భూక్యా బాలు, కొర్ర కృష్ణ, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ మోహన్, నల్లమోతు వెంకటనర్సయ్య, చిగురు ప్రభాకర్, కొర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## రెండు తెలుగురాష్ట్రాల మధ్య రహదారిని బిటిగా మార్చాలి

### -జగ్గయ్యపేట ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*



అప్పలనర్సింహాపురం టూ జగ్గయ్యపేట గ్రామాల ప్రధాన రహదారిని బిటీ రోడ్డుగా ఏర్పాటు చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ యెనికె జానకిరామయ్య వెల్లడించారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ తాతయ్యను ఆయన కల్సి వినతిపత్రంను అందచేసారు. ఈ రహదారి అభివృద్ధి చెందితే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన చెప్పారు. మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ యెనికె జానకిరామయ్య చేసిన వినతి పట్ల జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ తాతయ్య సానుకూలంగా స్పందించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అప్పలనర్సింహాపురం గ్రామంకు చెందిన పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## సాగర్ జలాలను వెంటనే విడుదల చేయాలి



*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
శ్రీశైలం డ్యామ్ ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కు నీరు వచ్చి చేరుతున్నందున వెంటనే సాగర్ జలాలను విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. రుణమాఫీలో ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షలు రుణం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అందచేయాలని ఆయన చెప్పారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటి సమావేశం సంఘం నాయకుడు మారుతి కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం డ్యామ్‌కు భారీగా నీరు వచ్చి చేరుతున్నదని ఆయన చెప్పారు. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు చెబుతుండటంతో మండల వ్యాప్తంగా చాలా మంది రైతులు వరినార్లు కూడా పోశారన్నారు. మరి కొంత మంది రైతులు నారు మడులు సిద్ధం చేసుకుంటున్నారన్నారని ఆయన చెప్పారు. ముందస్తుగా వరి నారులు పోసిన రైతులు నారుమడులు పెరిగిపోవడంతో సాగర్ జలాల కోసం ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. కురుస్తున్న వర్షాలతో జలాశయాలలో పూర్తి స్థాయిలో నీరు చేరుతుండటంతో ప్రభుత్వం ఎటువంటి జాప్యం లేకుండా నీటిని విడుదల చేయాలని ఆయన చెప్పారు. కొన్ని బ్యాంక్‌లు రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేసేందుకు మిగతా బ్యాంక్‌లలో అప్పులు లేనట్లుగా నోడ్యూస్ సర్టిఫికెట్ తీసుకురమ్మని రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన చెప్పారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ పథకంను అమలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రచ్చ నర్సింహారావు, ఇంటూరి అశోక్, రాసాల కనకయ్య, కట్టెకోల వెంకన్న, ఆలగడప అంజయ్య, బలుసు హనుమంతరావు, చింతలపాటి భాస్కర్, గురజాల వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రేస్ నేతలు



*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు లక్షన్నర రూపాయలు మాఫీ చేసినందుకు గాను మంగళవారం నేలకొండపల్లి లోని రైతువేదిక నందు సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటంలకు మండల కాంగ్రేస్ నాయకులు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, లిక్కి వీరబాబు, కొర్లకుంట నాగేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, జెర్రిపోతుల అంజనీ, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, గుడిబోయిన వెంకటేశ్వర్లు, గోపి ఉపేందర్ , కడియాల నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా గ్రామ పంచాయతీ వర్కర్‌ల అరెస్టు



*నేలకొండపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
గ్రామ పంచాయతీ వర్కర్‌ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మహధర్నాలో పాల్గొనేందుకు మంగళవారం నేలకొండపల్లి మండలం లోని వివిద గ్రామాల నుంచి బయలుదేరి వెళ్తున్న గ్రామ పంచాయతీ వర్కర్‌లను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నేలకొండపల్లి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ అధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు, కార్యదర్శి పొట్టపింజర బాబు, నాయకులు నగేష్ , బుచ్చిరాములు, షేక్.సైదులు, భూక్య నాగేశ్వరరావు, జల్లిపల్లి వీరబాబు, షేక్.అక్బర్ తదితరులు ఉన్నారు.

## కామేపల్లి పీహెచ్‌సీలో సిబ్బంది భారీగా బదిలీ

*కామేపల్లి, జూలై 30 ప్రభాతవార్త:*
కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వైద్య సిబ్బంది భారీగా బదిలీలు అయ్యారు. సాధారణ బదిలీలలో భాగంగా వారు బదిలీకావడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలను డాక్టర్ నెల్లూరి చందన మంగళవారం తెలిపారు. హెచ్ఈవో బి.దూప్‌సింగ్ తిరుమలాయపాలెం యుపీహెచ్‌సి, హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.రమణ ఎంపీ బంజర, ఎం.రాజు ఎంవిపాలెం, ఏఎన్ఎం బి.సక్కుబాయి మంచుకొండ, బి.భూలమ్మ పెద్దగోపతి, డి.చంద్రిక పెద్దగోపతి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ డి.మహేంద్రబాబు సింగరేణికి బదిలీ అయ్యారని తెలిపారు. అదే విధంగా ఏఎన్ఎం టి.తులసి తాళ్ళగూడెం నుండి పొన్నెకల్లుకు, వి.అరుణ బర్లగూడెం నుంచి ముచ్చర్లకు, కే.రేణుకా రాణి కొమ్మినేపల్లి నుండి తాళ్ళగూడెంకు, ఎస్.రమాదేవి ఊట్కూరు నుండి జాస్తిపల్లికి బదిలీ అయ్యారని తెలిపారు. బీవీ రమణ అశ్వారావుపేట నుండి కామేపల్లికి, హెచ్ఈవోగా నెల్లికుదురు నుండి వెంకటేశ్వర్లు,



కామేపల్లికి హెల్త్ అసిస్టెంట్ రాధాకృష్ణ ములకనూరు నుండి కామేపల్లికి, ఎం.లక్ష్మి ఆళ్ళపల్లి నుండి పండితాపురం, రామలక్ష్మి పెద్దగోపతి నుండి పండితాపురం, సుమిత్ర ఒఎస్ ఖమ్మం డీటీసీఓ నుండి కామేపల్లి పీహెచ్‌సీకి, వేంసూరు నుండి ఐడి కంప్యూటర్ వెంకటేశ్వర్లు కామేపల్లి పీహెచ్‌సికి బదిలీపై వచ్చారని ఆమె తెలిపారు.

# ఎక్కడపడితే అక్కడ చేతులేస్తాడు..

**విద్యార్థినులం బూతులను చెప్పలేకున్నాం..!**

**విద్యార్థినులపై ప్రభుత్వ ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు**

**చెప్పుదెబ్బలతో ఉపాధ్యాయుడికి తల్లిదండ్రుల దేహశుద్ధి**

**పనిష్మెంట్ పేరుతో విద్యార్థినులకు లైంగిక వేధింపులు**

**రూంలోకి వస్తే కావాల్సింది ఇస్తా అంటూ శారీరకంగా వేధింపులు**

**గతేడాదీ ఇదే తంతు..హెచ్చరించి వదిలేసిన ఉన్నతాధికారులు**

**ఇదీ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల(ఓల్డ్) ఫిజిక్స్‌ఉపాధ్యాయుడి బాగోతం**

**పాఠశాల ఆవరణలోనే ఉపాధ్యాయుడికి తల్లిదండ్రుల దేహశుద్ధి**

**విధుల్లోనుంచి తొలగించాలంటూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల డిమాండ్**

**ఉపాధ్యాయుడి అరెస్టు...ఫోక్సో చట్టం కింద కేసు నమోదు**

**ఘటనపై గిరిజన విద్యాశాఖ విచారణకు ఆదేశం**





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

పాఠాలు చెప్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన కొంత మంది ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల శాపంలా మారుతున్నారు.. తల్లిదండ్రుల కంటే అమితంగా పూజించే ఉపాధ్యాయులు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తికే కలంకం తీసుకొస్తున్నారు.. అభం శుభం తెలియని విద్యార్థినులు తల్లిదండ్రులను వదిలేసి ఆశ్రమ పాఠశాలల్లో చదుకుంటుంటే అన్ని తామై చూసుకోవాల్సిన ఉపాధ్యాయుడు మాత్రం కామంతో విద్యార్థినుల పట్ల వ్యవహరిస్తున్న తీరు విద్యార్థినులు మాటల్లో వినలేని పరిస్థితి నెలకొందంటే దుస్థితి ఏవిధంగా తయారైందో అర్థం చేసుకోవాలి. గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులను శారీరకంగా మానసికంగా వేధించడంతో పాటు అసభ్యపదజాలంతో దుర్భాషలాడుత్ను తీరుపై విద్యార్థినులు నెలరోజులుగా అనేక ఇబ్బందులను పడుతున్నారు. ఇక ఈ వేధింపులు తాము తాళలేమని స్వయంగా తల్లిదండ్రులకు మంగళవారం ఫోన్‌చేసి చెప్పడంతో పాఠశాలకు వచ్చిన తల్లిదండ్రులు తరగతిలో నుంచి ఉపాధ్యాయుడిని ఈడ్చుకొచ్చి మరీ చెప్పుదెబ్బలతో, పిడిగుద్దులతో దేహశుద్ధి చేశారు. ఈ క్రమంలో పాఠశాలలో జరుగుతున్న సంఘటనను చూస్తున్న విద్యార్థినులు ఒక్క సారిగా అరవడంతో ఆ ప్రాంతమంతా వసతి గృహంలో ఏంజరుగుతుందోనని ఆందోళన చెందారు. సదరు కీచక ఉపాధ్యాయుడు గతేడాది సైతం విద్యార్థినుల పట్ల ఇదే తీరుతో వ్యవహరించడంతో హెచ్ఎం పీవో, డీడీ దృష్టికి తీసుకెళ్లగా మొదటి తప్పుగా భావించి క్షమించి వదిలేశారు. ఐనా ఉపాధ్యాయుడు తన వంకర బుద్దిని మార్చుకోకపోగా మరలా విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, మార్కులు తక్కువగా వచ్చాయని విద్యార్థినుల శరీరంపై ఎక్కడపడితే అక్కడ చేతులువేస్తూ నులమడం వంటి వికృత కామక్రీడలను ప్రదర్శించేవాడని విద్యార్థినుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతే కాదు ఆ మాస్టారు ఆగడాలు అక్కడితో ఆగకుండా విద్యార్థినులతో రూంలోకి వస్తే కావాల్సింది ఇస్తా.. నాతో వస్తారా అంటూనే తననోటికొచ్చిన భూతులను (నోటితో చెప్పలేకపోతున్నాం అంటూ విద్యార్థినులు) చెప్పుకోలేని ప్రదేశాలలో ఒంటిపై చేతులేస్తాడంటూ విద్యార్థినులు కంటతడి పెడుతుంటే అక్కడున్న వారందరూ చలించిపోయారు. అంతే కాదు ఆ ఉపాధ్యాయుడును వెంటనే విధుల్లో నుంచి తొలగిండంతోపాటు కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### మరోసారి తప్పుచేయను..క్షమించి వదిలేయండి

విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవరిస్తున్నాడంటూ విద్యార్థినుల తల్లిదండ్రులచేతుల్లో దేహశుద్ధి చేయించుకున్న సదరు ఉపాధ్యాయుడు యూనిట్ టెస్టులో మార్కులు తక్కువ వచ్చాయని కొట్టానని నేనేం తప్పు చేయలేదని అంటూనే నన్ను క్షమించండి తప్పు చేశాను మరో సారి తప్పుదొర్లకుండా చూసుకుంటాను అంటూ ఏటీడీవో రాధమ్మ, హెచ్ఎం పద్మావతి ముందే అనడం విషేశం. అంతే కాదు మరోసారి తప్పుచేయనని లిఖితపూర్వకంగా సైతం రాసివ్వడం పట్ల హెచ్ఎం పద్మావతి మాట్లాడుతూ గతంలోనూ ఈ ఉపాధ్యాయుడి వ్యవహారంపై ఉన్నతాధికారులు పీవో, డీడీకి ఫిర్యాదు చేశానన్నారు. మానవవతా దృక్పతంతో మొదటి సారి తప్పుగా భావించి వదిలేశారన్నారు. కానీ ఉపాధ్యాయుడు తన వ్యవహార శైలిని మార్చుకోలేదని విద్యార్థినులు తనను సైతం సంప్రదించకుండా తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పారన్నారు. ఈ విషయంపై ఏటీడీవో రాధ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు నివేదిక అందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినుల పట్ల ఉపాధ్యాయులు జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

### ఉపాధ్యాయుడిపై ఫోక్సో చట్టం కింద కేసునమోదు: బత్తుల సత్యనారాయణ, సిఐ.ఇల్లెందు

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమాచారం అందుకున్న ఇల్లెందు ఎస్సై నాగుల్‌మీరాఖాన్ సదరు ఉపాధ్యాయుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఉపాధ్యాయుడుపై ఫోక్సో చట్టం కింద కేసునమోదు చేసినట్లు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. బుధవారం రిమాండ్‌కు తరలించనున్నామన్నారు.



## ప్రకృతివైపరీత్యాలపై అవగాహన కల్గిఉండాలి

**- మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :**

ప్రకృతివైపరీత్యాల పట్ల ప్రతిఒక్కరు అవగాహన కల్గిఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు ఎన్డీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రకృతివైపరీత్యాలతో భయంకరమైన నష్టాలు జరుగుతాయన్నారు. ప్రాణనష్టంతో పాటు ఆస్తినష్టం కూడా జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు తమవంతు కర్తవ్యంగా రక్షిత సహాయ, పునరావాస కార్యక్రమాల్లో పాల్గొని సేవలు అందజేయాలన్నారు. తొలుత ప్రకృతివైపరీత్యాలు సంభవించినప్పుడు అధికారులు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియామాలపై ఎన్డీఆర్ఎస్ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఎన్డీఆర్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై30 - ప్రభాతవార్త:**



రైతాంగం ఆర్థికంగా బలోపేతమవ్వాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. మంగళవారం రైతు రుణమాఫిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల ఖాతాల్లోకి రుణమాఫి నిధులను విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రైతు రుణమాఫి పథకంలో భాగంగా రెండో విడతలో రూ.1.5లక్షల లోపు రుణాలున్న రైతుల ఖాతాల్లో నిధులు వేసినట్లు తెలిపారు. ఈ విడతలో జిల్లాలోని 16,377మంది లబ్దిదారులకు రూ.13.7కోట్లను జమచేసినట్లు తెలిపారు. రైతులు తమ ఇళ్ల, పోలాల్లో నీటికుంటలను ఏర్పాటు చేసుకోడానికి ఉపాధి హామీ పథకంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నీటికుంటల్లో అజోల్ల నాచు పెంపకం, కొర్రమీను చేపల పెంపకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టడం ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చన్నారు. పశుసంపద సంరక్షణకు పశువుల కొట్టాలను ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకంలో పశువుల కొట్టాల ఏర్పాటుకు నిధులను మంజూరు చేస్తామన్నారు. జిల్లాలోని ములకలపల్లి మండలం పాతూరు గ్రామంలోని రైతులు ప్రయోగాత్మకంగా చేపల పెంపకం చేపడుతున్నారని, దుమ్ముగూడెంలో రైతులు బాతుల పెంపకంతో లాభాలను ఆర్జిస్తున్నారన్నారు. రైతులు ధైర్యంగా వినూత్న పంటల దిశగా అడుగులు వేయాలన్నారు. రుణమాఫీలో సమస్యలు తలెత్తితే బ్యాంకర్లు ఏఈవోకు తెలపాలని వారు జిల్లా కార్యాలయానికి తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా వినియోగించుకొని సమగ్ర అభివృద్ధిని సాధించాలని, దీనికి అవసరమైన సాయాన్ని జిల్లా యంత్రాంగం అందిస్తుందన్నారు. రైతు రుణమాఫి చెక్కులను లబ్దిదారులకు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార సంఘాల అధికారి ఖుర్షిద్, కేవీకే శాస్త్రవేత్త లక్ష్మీనారాయణమ్మ, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌రెడ్డి, అన్ని బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**


**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 30 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ నందు వాహ నాల నిర్వహణకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీ ఎం(పర్సనల్) ఎస్. రమేష్ తెలిపారు. ఆయన మంగళ వారం విలేకరులతో మాట్లా డారు. నాన్ ఏసీ 6ప్లస్‌వన్ సీటింగ్, బీ ఎస్-6 నాన్‌ఏసీ టూవీల్‌డ్రైవ్ హార్డ్ టాప్ జీప్ కొరకు టెండర్లు కోరడ మైందని, వచ్చేనెల 12లోపు ధర ఖాస్తులు అందజేయాలని తెలిపారు.

## రుణమాఫీ రైతులకు అవగాహన

**పినపాక, జులై 30, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండు లక్షల రుణమాఫీపై వ్యవసాయ శాఖాధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో విడత రుణమాఫీ నిధుల విడుదలపై మండల కేంద్రంలో గల రైతు వేదికలో రైతలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రుణమాఫీ విషయంలో తమ సమస్యలు, సందేహాలను వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకు రాగా రైతుల సమస్యలు, సందేహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం, వైస్‌ఎంపిపి కంది సుబ్బారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఎండి.బషీరుద్దీన్, ఉడుముల లక్ష్మిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈఓలు కొమరం లక్ష్మణ్‌రావు, రమేష్ పాల్గొన్నారు.